# తొలివార్త
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

www.epaper.tolivaartha.com

ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 154 శుక్రవారం 09 - 10 - 2026 వెల : 4/- పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial



best deal
HEALTH & WEALTH
"అవకాశాలను సృష్టించడం, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడం."
We create opportunities | 9640707117 (What's up only)


## హైదరాబాద్‌లో ఇండియా కూటమి

# 'సేవ్ డెమోక్రసీ'

- హైదరాబాద్‌లో ఇండీ కూటమి 'చలో లోక్‌భవన్' ఉద్రిక్తం
- మంత్రులను అరెస్ట్ చేసిన పోలీసులు
- సర్ ప్రక్రియలో అవకతవకలకు నిరసనగా ఇండీ కూటమి ఆధ్వర్యంలో చలో లోక్‌భవన్ కార్యక్రమం చేపట్టారు
- మంత్రులను అరెస్ట్ చేసి పంజాగుట్ట పీఎస్‌కు తరలించారు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్
- పోలీసులతో నేతలకు తీవ్ర వాగ్వాదం



**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 08 :**
హైదరాబాద్‌లో 'సేవ్ డెమోక్రసీ' పేరుతో ఇండీ కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన చలో లోక్ భవన్ ఉద్రిక్తంగా మారింది. నెక్లెస్ రోడ్ నుంచి లోక్ భవన్ వరకు భారీ ప్రదర్శనగా ఇండీ కూటమి ప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, వామపక్ష పార్టీ నేతలు ఈ ప్రదర్శనలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు.దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా 'సేవ్ డెమోక్రసీ' పేరుతో ఇండీ కూటమి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేపట్టిన 'చలో లోక్‌భవన్' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నుంచి లోక్ భవన్ వరకు కూటమి నేతలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అజారుద్దీన్, శ్రీధర్ బాబు, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తదితర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. - మిగతా 2 లో

## బెంగాల్, బీహార్ తర్వాత

# తెలంగాణ టార్గెట్



- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- మోదీ ప్రభుత్వంపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తీవ్ర ఆరోపణలు
- బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై 92 లక్షల ఓట్లు తొలగించాయని వ్యాఖ్య
- ప్రజాస్వామ్యాన్ని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 08 :**
తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై ఏకంగా 92 లక్షల ఓట్లను తొలగించాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ ఆరోపణలు చేశారు.అధికారంలో ఉండటానికి మోదీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని - మిగతా 2 లో



## తెలంగాణలో

# మండుతున్న ఎండలు

- పలుచోట్ల 37 డిగ్రీల ఉష్ణోగ్రత
- తెలంగాణలో మళ్లీ పెరిగిన ఎండల తీవ్రత
- ఆదిలాబాద్‌లో గరిష్ఠంగా 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- రాష్ట్రం నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రారంభం

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 08 :**
తెలంగాణలో ఎండల తీవ్రత మళ్లీ పెరుగుతోంది. నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రక్రియ ప్రారంభం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. పగటిపూట ఎండ ప్రతాపం, రాత్రివేళల్లో ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.గురువారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సాధారణం - మిగతా 2 లో



## బాలీవుడ్‌లో విషాదం.. ప్రముఖ నటుడు నానా పటేకర్ కన్నుమూత

- బాలీవుడ్ నటుడు నానా పటేకర్ (75) గుండెపోటుతో కన్నుమూత
- గోవాలోని తన నివాసంలో అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తరలింపు
- తెల్లవారుజామున 5:20 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు వెల్లడి
- మూడు జాతీయ అవార్డులు, పలు ఫిలింఫేర్ పురస్కారాలు అందుకున్న నానా
- 'నటసామ్రాట్' చిత్రానికి ఉత్తమ నటుడిగా ఫిలింఫేర్ అవార్డు

**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 08 :**
భారతీయ సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విలక్షణ నటనకు చిరునామాగా నిలిచిన ప్రముఖ నటుడు నానా పటేకర్ (75) గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. గోవాలోని తన నివాసంలో ఆయనకు - మిగతా 2 లో

## సౌదీకు విమానాలు రద్దు చేసిన భారత సంస్థలు




- సౌదీలో భద్రతా కారణాలతో రియాద్‌కు విమాన సర్వీసుల రద్దు
- ఎయిర్ ఇండియా, ఇండిగో, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ కీలక నిర్ణయం
- అక్టోబర్ 10 వరకు విమాన సర్వీసులు నిలిపివేస్తున్నట్లు ప్రకటన
- టికెట్ డబ్బులు పూర్తిగా వాపస్ ఇస్తామని స్పష్టం చేసిన సంస్థలు
- సౌదీ విమానాశ్రయాలపై హౌతీల దాడుల నేపథ్యంలో ఈ పరిణామం

## మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు సాధనం

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- దేశంలోని ప్రతీ జిల్లాకు 5జీ సేవలు విస్తరించాయన్న మోదీ
- మొబైల్ ఇంటర్నెట్ వేగం 2022తో పోలిస్తే 10 రెట్లు పెరిగిందని వెల్లడి
- డిజిటల్ ఇండియా ద్వారా సాంకేతిక అంతరాలను తగ్గించామన్న ప్రధాని



**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 08 :**
భారత టెలికాం రంగం కేవలం నెట్‌వర్క్‌లు, స్పెక్ట్రమ్, ఇంటర్నెట్ వేగానికే పరిమితం కాలేదని, సుపరిపాలన, ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడంలో మొబైల్ కనెక్టివిటీ ఒక కీలక శక్తిగా ఆవిర్భవించిందని - మిగతా 2 లో

## జూరాల నీళ్లు వదిలిన

# రైతులపై కేసులు



- 14 మందిపై కేసు నమోదు
- వనపర్తి జిల్లాలో 14 మంది రైతులపై పోలీసులు కేసు నమోదు
- జూరాల కాలువకు బలవంతంగా నీళ్లు విడుదల చేయడమే ఇందుకు కారణం
- పంటలు ఎండిపోతున్నా అధికారులు స్పందించకపోవడంతో గేట్లు ఎత్తిన రైతులు
- ఇరిగేషన్ డీఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడి
- నీటి కోసం ధర్నా చేసిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులపై కూడా కేసులు

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 08 :**
సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయన్న ఆవేదనతో, జూరాల ప్రాజెక్టు కాలువకు బలవంతంగా నీటిని విడుదల చేసిన 14 మంది రైతులపై పోలీసులు కేసు నమోదు చేశారు. వనపర్తి - మిగతా 2 లో

# ఎర్రగా మారిన భూగోళం!

- ప్రపంచానికి 'సూపర్ డూపర్ ఎల్ నినో' ముప్పు
- ప్రపంచవ్యాప్తంగా "సూపర్ డూపర్ ఎల్ నినో" హెచ్చరికలు
- భూగోళం దాదాపు పూర్తిగా ఎరుపు రంగులోకి మారిందన్న నిపుణులు
- పసిఫిక్ సముద్రంలో రికార్డు స్థాయిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- 2027 ఫిబ్రవరి వరకు ఎల్ నినో ప్రభావం కొనసాగే అవకాశం



**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 08 :**
ప్రపంచవ్యాప్తంగా వాతావరణ నిపుణులు తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న 'ఎల్ నినో' అసాధారణ రీతిలో బలపడి, 'సూపర్ డూపర్ ఎల్ నినో'గా మారుతోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది - మిగతా 2 లో



## వ్యక్తులు కాదు, వ్యవస్థే ముఖ్యం

- ఐటీడీపీకి నారా లోకేశ్ దిశానిర్దేశం
- ఐటీడీపీ విభాగంపై నారా లోకేశ్ సమీక్షా సమావేశం
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన
- వైసీపీ దుష్ప్రచారాన్ని దీటుగా తిప్పికొట్టాలని పిలుపు
- ఐటీడీపీ కమిటీలను త్వరగా నియమించాలని ఆదేశం

**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 08 :**
వ్యక్తులు కాదు, వ్యవస్థే ప్రధానమనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ఐటీ వింగ్ (ఐటీడీపీ) పనిచేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా - మిగతా 2 లో

## బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక సంస్థల ఎన్నికలు



- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా
- రాష్ట్రంలో స్థానిక సంస్థల ఏర్పాట్లపై అధికారులతో ఎస్ఈసీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది
- స్థానిక సంస్థల ఎన్నికలకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు

**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 08 :**
ఏపీలో స్థానిక ఎన్నికల ముందస్తు ఏర్పాట్లు, సంసిద్ధతపై ఇవాళ విజయవాడలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా, కార్యదర్శి డా. మల్లికార్జున్, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ, మున్సిపల్ పరిపాలన - మిగతా 2 లో

# 'బిల్డ్ ఏపీ'

## తమ నినాదమన్న సీఎం చంద్రబాబు

- దేశ ప్రగతిలో ఏపీ కీలకమన్న పీయూష్ గోయల్
- 'బిల్డ్ ఏపీ' నినాదంతో ముందుకు వెళుతున్నామని స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు
- ఢిల్లీలో సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న సీఎం, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్
- ఒప్పందాలను వాస్తవ పెట్టుబడులుగా మార్చడమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి
- ఏపీ అభివృద్ధికి కేంద్రం సంపూర్ణ మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చిన పీయూష్ గోయల్
- గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి భారీ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయని వెల్లడి




**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 08 :**
'బిల్డ్ ఏపీ' నినాదంతో ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి కల్పనలో దేశంలోనే అగ్రగామి గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఢిల్లీ వేదికగా జరిగిన భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) భాగస్వామ్య సదస్సు-2026 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, భవిష్యత్ కార్యాచరణను పారిశ్రామికవేత్తలకు వివరించారు.గత 28 నెలల్లో రాష్ట్రానికి రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించగలిగామని చంద్రబాబు తెలిపారు. కేవలం అవగాహన ఒప్పందాల (ఎంవోయూ)కే పరిమితం కాకుండా, వాటిని వాస్తవ పెట్టుబడులుగా మార్చేందుకు పటిష్ఠమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని చెప్పారు. గూగుల్ 1 గిగావాట్ డేటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్ - మిగతా 2 లో

# సంపాదకీయం

## పతకాలు చెప్పే పాఠం



నువ్వా నేనా అన్నట్టు తలపడే క్రీడోత్సవాల్లో కూడా యుద్ధంలో మాదిరే అవతలి పక్షంపై గెలిచి తీరాలన్న తపన, పట్టుదల ఉంటాయి. ఈర్ష్య, అహంకారం వంటివీ అప్పుడప్పుడు కనబడకపోవు. కానీ దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నెల్సన్ మండేలా చెప్పినట్టు ప్రపంచాన్ని మార్చే శక్తి, కోట్లాదిమందికి ప్రేరణగా నిలిచే సామర్థ్యం, ప్రపంచ పౌరుల్ని ఒక్కటిచేసే సత్తా క్రీడలకే ఉంటుంది. జపాన్‌లోని నగోయాలో రెండు వారాలు కొనసాగి, ఎన్నో అద్భుతాలు ప్రపంచానికందించిన ఆసియా క్రీడల సంరంభం ఆదివారం ముగిసింది. చైనా, జపాన్, దక్షిణ కొరియా క్రీడాకారుల తర్వాత పతక విజేతల్లో మన ఆటగాళ్లది నాలుగో స్థానం. 2023నాటి చైనా క్రీడోత్సవాల్లోనూ మన స్థానం అదే గనుక ఫర్వాలేదన్న అభిప్రాయం కలుగుతుంది. కానీ సంఖ్యరీత్యా ఈసారి తీసికట్టే. గతంలో 28 స్వర్ణపతకాలు గెలుచుకున్న మన దేశం ఇప్పుడు 21కి సరిపెట్టుకోవాల్సివచ్చింది. వెండి పతకాల్లో చూస్తే 38 నుంచి 28కి పడిపోయాం. కాంస్యంలోనూ అంతే. గతంలో వాటి సంఖ్య 41 కాగా ఇప్పుడు 37. షూటింగ్, ఆర్చెరీ, అథ్లెటిక్స్ విభాగాల్లో అనుకున్న స్థాయిలో స్వర్ణాలు గెలుచుకోలేకపోవటం పెద్ద లోటు. మనం నాలుగో స్థానంలో ఉన్నామన్న మాటేగానీ తొలి ముగ్గురితో పోలిస్తే చాలా దూరంలో ఉన్నట్టు లెక్క. ఉదాహరణకు 341 పతకాలతో చైనా, 269తో జపాన్, 150తో దక్షిణ కొరియా ఉన్నాయి. గతంలో 107 పతకాలు గెల్చుకున్న మన జట్లు ఇప్పుడు 85కి పరిమితమయ్యాయి.మన క్రీడాకారుల ఎంపిక ఈసారి కొంత కఠినంగానే ఉంది. పతకాలు రాబట్టగలిగేవారినే ఎంపిక చేయాలన్న పట్టుదల కనబడింది. అందుకు నిర్దేశించిన గీటురాళ్లు కూడా చిన్నవేం కాదు. గత క్రీడోత్సవాల్లో, ఆసియన్ చాంపియన్‌షిప్, అంతర్జాతీయంగా గుర్తింపుపొందిన ఇతర టోర్నీల్లో తొలి ఆరుస్థానాల్లో నిలిచినవారినే జపాన్ పంపాలన్నది అందులో ముఖ్యమైన ది. గతంలో 'సొంత ఖర్చులతో వస్తాం. అవకాశమీయండి' అని అడిగే క్రీడాకారులు... మన్నించిన అభ్యర్థనలూ తక్కువేం కాదు. ఈసారి కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ అలాంటివారికి ఎట్టి పరిస్థితుల్లోనూ చోటీయరాదన్న కృతనిశ్చయంతో ఉంది. మెరుగ్గా ఆడేవారికి మాత్రమే అవకాశం ఇవ్వాలన్న సంకల్పం మంచిదే. ఇందువల్ల వెళ్లిన క్రీడాకారుల సంఖ్య తగ్గింది. వారిలో ఎక్కువ శాతంమంది మెడల్ రౌండ్ వరకూ వెళ్లగలిగారు. ఎప్పట్లాగే ఇతర ఈవెంట్లతో పోలిస్తే మనకు అథ్లెటిక్స్‌లోనూ, షూటింగ్‌లోనూ ఎక్కువ పతకాలొచ్చాయి. వాటిల్లో కూడా సంఖ్యాపరంగా తగ్గినట్టే.ఆసియా క్రీడోత్సవాలను ఒలింపిక్స్‌కు ముందస్తు పరీక్షలుగా భావిస్తారు. అక్కడ పనితీరునిబట్టే ఒలింపిక్స్‌లో జాతకం ఎలా ఉండబోతోందో చెప్పవచ్చంటారు. చైనా క్రీడోత్సవాలకూ, జపాన్ ఉత్సవాలకూ మధ్య మన దేశం దాదాపు రూ. 98 కోట్లు వ్యయం చేసింది. కానీ సాధించింది చాలా తక్కువే. మనకొచ్చిన స్వర్ణాల్లో కూడా అత్యధికం...అంటే 21లో 13 టీమ్ ఈవెంట్స్‌కు సంబంధించినవే. సమష్టిగా, సమన్వయంతో ఆడి గెల్చుకోవటం ప్రశంసించదగ్గదే అయినా, ఒలింపిక్స్‌లో ఈ ఈవెంట్స్‌కు చోటుండదు. ఆటగాళ్ల పనితీరు మెరుగుపడిందా లేదా అన్నది చూడాలి తప్ప, పతకాలను చూసి అంచనాకు రాకూడదన్న అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి ఆదెల్ సుమారీవాలాతో ఏకీభవించటం కొంత కష్టమే. సగం స్వర్ణాలు క్రికెట్, కబడ్డీ, హాకీ వగైరాలకే వచ్చాయి. ఇవన్నీ జట్టు సమష్టి బలాన్ని చాటాయి... నిజమే. కానీ వ్యక్తిగత ఈవెంట్లలో మరింత మెరుగ్గా ఉంటే ఒలింపిక్స్‌కు అది లాభిస్తుంది.అంతర్జాతీయ సందర్భాల కోసం కఠిన నిబంధనలతో క్రీడాకారుల ఎంపిక, శిక్షణ వగైరాలు మంచిదే. కానీ పాఠశాల స్థాయినుంచే ఈ రంగంలో అర్హులైనవారిని గుర్తించి, స్పోర్ట్స్ అథారిటీలు, అకాడెమీలద్వారా వారిని సానబడితేనే జాతీయ స్థాయిలో మెరికల్లాంటి క్రీడాకారులు రూపొందుతారు. మన బడుల్లో మంచినీరు, మరుగుదొడ్లవంటి మౌలిక సదుపాయాల కల్పనే అంతంతమాత్రం. అలాంటిచోట క్రీడలకు చోటిస్తారని ఆశించటం దురాశే. ఏదేమైనా ఇప్పుడు బయటపడిన లోటుపాట్లను నిశితంగా గమనించి సరిదిద్దుకుంటే 2028లో జరిగే లాస్‌ఏంజెలెస్ ఒలింపిక్స్ నాటికి, 2030లో జరిగే దోహా ఆసియా క్రీడోత్సవాలనాటికి మన దేశం మరింత ఉన్నత స్థాయికెదుగుతుంది.

## బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక సంస్థల ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి - శాఖ కమిషనర్ డైరెక్టర్ సంపత్‌కుమార్‌తో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, నగర పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపైనే ప్రధానంగా చర్చించినట్లు పునేఠా తెలిపారు. సున్నితమైన ప్రాంతాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పటిష్ఠ చర్యలు ఉండాలని ఆదేశించారు.ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి సిద్ధమైన ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. బ్యాలెట్ పేపర్ ద్వారానే ఇవి జరుగుతాయని చెప్పారు. ఇప్పటికే అవసరమైన బ్యాలెట్ బాక్సులను స్థానిక సంస్థల వారీగా సిద్ధం చేశామన్నారు. ఇందుకోసం రెండు నెలలుగా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. బ్యాలెట్ ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్‌ను ఫైనల్ చేస్తామని అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు.సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులపై తీర్పు మేరకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయగానే ఎన్నికలను విడతల వారీగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ అనేది పంచాయతీరాజ్, మున్సిపల్ యాక్ట్ ప్రకారం 15 రోజుల వ్యవధిలో పూర్తి చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ మేరకు అధికారులంతా సిద్ధంగా ఉన్నారని అనిల్ చంద్ర పునేఠా తెలియజేశారు."ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి సిద్ధమైన ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తాం. బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి. అవసరమైన బ్యాలెట్ బాక్సులను ఇప్పటికే స్థానిక సంస్థల వారీగా సిద్ధం చేశాం. రెండు నెలలుగా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నాం. ఎన్నికలకు అధికారులంతా సిద్ధంగా ఉన్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎన్నికల నిర్వహణకు సిద్ధం."

## వ్యక్తులు కాదు, వ్యవస్థే ముఖ్యం

మొదటిపేజీ తరువాయి - తీసుకెళ్లడంతో పాటు, ప్రతిపక్ష వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.గురువారం అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఐటీడీపీ విభాగంపై నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీకి, ప్రభుత్వానికి మధ్య ఐటీడీపీ ఒక వారధిగా నిలవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజలకు వివరిస్తూనే, సోషల్ మీడియాలో ప్రత్యర్థులు చేసే అసత్య ప్రచారాలను ఆధారాలతో సహా తిప్పికొట్టాలని స్పష్టం చేశారు.ఐటీడీపీ కమిటీల నియామక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని లోకేశ్ ఆదేశించారు. విభాగంలోని ప్రతి సభ్యుడిని 'మై టీడీపీ యాప్'తో అనుసంధానించాలని స్పష్టం చేశారు. పార్టీలోని ఇతర విభాగాలతో సమన్వయం చేసుకుంటూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఐటీడీపీ మరింత పటిష్ఠంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ముఖ్యనేత చింతకాయల విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## జూరాల నీళ్లు వదిలిన రైతులపై కేసులు

మొదటిపేజీ తరువాయి - జిల్లా అమరచింత పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. సాగునీటి పారుదల శాఖ డిప్యూటీ ఇంజినీర్ (డీఈ) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు అమరచింత ఎస్సై స్వాతి గురువారం వెల్లడించారు.సాగునీరు విడుదల చేయకపోవడంతో తమ పంటలు కళ్లెదుటే ఎండిపోతున్నాయని రైతులు గత కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు విన్నవించినా స్పందన లేకపోవడంతో, గత నెల సెప్టెంబర్ 19వ తేదీ సాయంత్రం వారే నేరుగా జూరాల ప్రాజెక్టు వద్దకు చేరుకున్నారు. ప్రాజెక్టు గేట్లు ఎత్తి కాలువ ద్వారా తమ పొలాలకు నీటిని విడుదల చేసుకున్నారు. సెప్టెంబర్ 19, 20 తేదీల్లో చోటుచేసుకున్న ఈ పరిణామాలపై ఇరిగేషన్ డీఈ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగానే రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.ఇదే వ్యవహారంలో మరికొందరిపై కూడా కేసులు నమోదయ్యాయి. జూరాల ప్రాజెక్టు నుంచి తక్షణమే సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 21వ తేదీన జమ్మిచేడు వద్ద ధర్నా నిర్వహించిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులపై కూడా కేసులు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# 'బిల్డ్ ఏపీ' తమ నినాదమన్న సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి - వంటి దిగ్గజ సంస్థలు ఏపీలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న ఎస్క్రో ఖాతాను నవంబరు 12, 13 తేదీల్లో ప్రారంభిస్తామని ప్రకటించారు. పెట్టుబడులకు అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని రద్దు చేశామని, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పరిశ్రమలకు అన్ని అనుమతులు వేగంగా అందిస్తున్నామని తెలిపారు.నదుల అనుసంధానం ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నీటి కొరత తీర్చవచ్చని చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా, రాష్ట్రాన్ని సౌత్‌ఈస్ట్ ఏషియాకు గేట్‌వేగా మార్చడమే ధ్యేయమన్నారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 110 గిగావాట్లకు ఒప్పందాలు కుదిరాయని, ప్రత్యేక ట్రాన్స్‌మిషన్ కారిడార్ ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. దుగరాజపట్నం, మచిలీపట్నంలో షిప్ బిల్డింగ్ కేంద్రాలు, తిరుపతి, కొప్పర్తిలలో ఎలక్ట్రానిక్స్, డ్రోన్ క్లస్టర్లు




ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పాలనలో ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని, అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభమవుతాయని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారం అభినందనీయమని, పోలవరం, అమరావతి నిర్మాణానికి అండగా నిలుస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, భారత అభివృద్ధి ప్రస్థానంలో ఆంధ్రప్రదేశ్‌ది చారిత్రక పాత్ర అని కొనియాడారు. శాతవాహనుల కాలం నుంచే ఆంధ్ర ప్రాంతం నౌకా వాణిజ్యానికి ప్రసిద్ధి అని గుర్తుచేశారు. విజనరీ నేత చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకెళుతోందని ప్రశంసించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు "టీమ్ ఇండియా"గా కలిసి పనిచేస్తున్నాయని, కేంద్రం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఏపీ భారీ పెట్టుబడులను ఆకర్షిస్తోందని అన్నారు. 'ఆత్మనిర్భరత, ఆత్మవిశ్వాస్, ఆత్మరక్ష' అనే విధానాలతో దేశం ముందుకు సాగుతోందని, వికసిత్ భారత్ లక్ష్య సాధనలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐఐ డీజీ చంద్రజిత్ బెనర్జీ, అధ్యక్షుడు ముకుంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగా మారిన భూగోళం!

మొదటిపేజీ తరువాయి - 1950 తర్వాత సంభవించిన అత్యంత శక్తిమంతమైన ఎల్ నినోలలో ఒకటిగా నిలిచిపోవచ్చని ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ వాతావరణ సంస్థ (ఔమీా) అంచనా వేసింది. మానవ ప్రేరిత వాతావరణ మార్పుల ప్రభావాన్ని ఇది మరింత తీవ్రతరం చేస్తుందని వెల్లడించింది.పసిఫిక్ మహాసముద్రం భారీ ఎత్తున ఉష్ణాన్ని విడుదల చేస్తుండటంతో భూగోళంలోని మెజారిటీ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగనున్నాయి. వాతావరణ శాస్త్రవేత్త ర్యాన్ మాయే విడుదల చేసిన గ్లోబల్ క్లైమేట్ మ్యాప్‌లో, అమెరికా మినహా భూమి దాదాపు పూర్తిగా ఎరుపు రంగులో కనిపిస్తోంది. ఎల్ నినో ప్రస్తుతం గరిష్ఠ శక్తితో కొనసాగుతోందని, దీని ప్రభావం 2027 ఫిబ్రవరి వరకు ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు. నినో 3.4 ప్రాంతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3.4°C ఎక్కువగా నమోదయ్యాయని, ఇది గత రికార్డులన్నింటినీ అధిగమించిందని మరో వాతావరణ శాస్త్రవేత్త జీక్ హాస్‌ఫాదర్ తెలిపారు.2026 చివరి నాటికి మధ్య, తూర్పు పసిఫిక్ ప్రాంతాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రికార్డు స్థాయిలో 3.7ళీజ మేర పెరిగే అవకాశం ఉందని డబ్ల్యూఎంఓ అంచనా వేసింది. ఎల్ నినో ప్రభావం కారణంగా ప్రపంచవ్యాప్తంగా 2027 ఫిబ్రవరి నాటికి దాదాపు 4,51,000 అదనపు మరణాలు సంభవించే ప్రమాదముందని చికాగో యూనివర్సిటీ పరిశోధకులు హెచ్చరించారు. సాధారణంగా ప్రతి రెండు నుంచి ఏడేళ్లకు ఒకసారి సంభవించే ఎల్ నినో, ప్రపంచ ఉష్ణోగ్రతలను పెంచడంతో పాటు వర్షపాత గమనంలోనూ భారీ మార్పులకు కారణమవుతుంది.

## బాలీవుడ్‌లో విషాదం.. ప్రముఖ నటుడు నానా పటేకర్ కన్నుమూత

మొదటిపేజీ తరువాయి - తీవ్రమైన గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో తెల్లవారుజామున 5:20 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచినట్లు ఆసుపత్రి వర్గాలు ధ్రువీకరించాయి.ఆసుపత్రికి తీసుకొచ్చిన తర్వాత దాదాపు 45 నిమిషాల పాటు వైద్యులు ఆయనను బతికించేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, అయినప్పటికీ వారి ప్రయత్నాలు ఫలించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆయన మరణవార్తతో చిత్ర పరిశ్రమ దిగ్భ్రాంతికి గురైంది.1978లో 'గమన్' చిత్రంతో బాలీవుడ్‌లో అడుగుపెట్టిన నానా పటేకర్, తన విలక్షణమైన నటన, డైలాగ్ డెలివరీతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 'పరిందా', 'అబ్ తక్ ఛప్పన్', 'యశ్వంత్', 'వజూద్' వంటి చిత్రాలతో ఆయన నటనకు దేశవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా 2000 తర్వాత 'శక్తి: ది పవర్', 'అపహరణ్', 'టాక్సీ నెం 9211' వంటి సినిమాల్లో ఆయన నటన విమర్శకుల మన్ననలు పొందింది.ఒకవైపు సీరియస్ పాత్రలతో అలరిస్తూనే, మరోవైపు కామెడీతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. 'వెల్కమ్' (2007), 'వెల్కమ్ బ్యాక్' (2015) చిత్రాలలో ఆయన పోషించిన 'ఉదయ్ శెట్టి' పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుంది. 'రాజ్‌నీతి' చిత్రంలో ఆయన నటనకు ఫిలింఫేర్ అవార్డుకు నామినేట్ అయ్యారు. తన అద్భుత నట ప్రస్థానంలో మూడు జాతీయ అవార్డులను అందుకున్నారు. 2016లో మరాఠీ చిత్రం 'నటసామ్రాట్'లో ప్రదర్శించిన అసమాన నటనకు గాను ఆయన ఫిలింఫేర్ ఉత్తమ నటుడి పురస్కారాన్ని గెలుచుకున్నారు. నటుడిగానే కాకుండా 'యశ్వంత్', 'వజూద్', 'ఆంచ్' వంటి చిత్రాల్లో నేపథ్య గాయకుడిగా కూడా తన ప్రతిభను చాటుకున్నారు. నానా పటేకర్ మృతితో భారతీయ సినిమా ఓ గొప్ప నటుడిని కోల్పోయిందని పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు సాధనం

మొదటిపేజీ తరువాయి -

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. నేడు ఢిల్లీలో ప్రారంభమైన 10వ 'ఇండియా మొబైల్ కాంగ్రెస్' (ఐఎంసీ) 2026 సదస్సును ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గత దశాబ్ద కాలంలో మొబైల్ ఫోన్లు సాధారణ కమ్యూనికేషన్ పరికరాల స్థాయి నుంచి సుపరిపాలనను అందించే ముఖ్యమైన సాధనాలుగా రూపాంతరం చెందాయని అన్నారు. 'మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు ఒక సాధనంగా మారింది' అని ఆయన పేర్కొన్నారు. భారత టెలికాం ప్రస్థానంలో ఇండియా మొబైల్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని ప్రధాని గుర్తుచేశారు. "2022లో ఇదే వేదికపై దేశంలో 5జీ సేవలను ప్రారంభించాం. 2023 నాటికి 5జీని దేశవ్యాప్తంగా విస్తరింపజేయడంలో ముందడుగు వేశాం. ఈ రోజు దేశంలోని ప్రతి జిల్లాకు 5జీ కనెక్టివిటీ చేరింది. ప్రస్తుతం దేశంలో 5.5 లక్షలకు పైగా 5జీ బేస్ స్టేషన్లు పనిచేస్తున్నాయి. 2022తో పోలిస్తే మొబైల్ ఇంటర్నెట్ వేగం 10 రెట్లు పెరిగింది" అని ప్రధాని వివరించారు.ఒక దశాబ్దం క్రితం దేశంలో 'డిజిటల్ విభజన' ఒక పెద్ద సవాలుగా ఉండేదని, కొత్త సాంకేతికత కొందరికే దక్కేదని మోదీ గుర్తుచేశారు. ఈ సమస్యను అధిగమించేందుకే 'డిజిటల్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రారంభించామని, మొబైల్ ఫోన్‌ను కేంద్రంగా చేసుకుని డిజిటల్ సేవలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తెచ్చామని వివరించారు. భారతీయులకు టెలికాం అంటే కేవలం సాంకేతికత మాత్రమే కాదని, అంతకు మించి అని ఆయన అన్నారు.కోవిడ్ మహమ్మారి సమయంలో భారత డిజిటల్ వ్యవస్థ ప్రాముఖ్యతను ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో కార్యకలాపాలు స్తంభించిపోయినప్పుడు కూడా, మన దేశంలో కార్యాలయాలు, బ్యాంకులు, విద్యా సంస్థలు డిజిటల్ మౌలిక సదుపాయాల వల్లే నిరంతరాయంగా పనిచేయగలిగాయని గుర్తుచేశారు.ఈ ఏడాది ఐఎంసీ థీమ్ 'సరిహద్దులు లేని విస్తరణ' అని, ఇది భారత టెలికాం, డిజిటల్ మౌలిక సదుపాయాల ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుందని మోదీ అన్నారు. అక్టోబర్ 7 నుంచి 10 వరకు జరగనున్న ఈ సదస్సును టెలికమ్యూనికేషన్స్ విభాగం, సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఓఏఐ) సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన దేశ, విదేశీ టెలికాం ఆపరేటర్లు, పరిశ్రమల అధిపతులు, నిపుణులు, స్టార్టప్ ప్రతినిధులకు ప్రధాని స్వాగతం పలికారు.

## హైదరాబాద్‌లో ఇండియా కూటమి 'సేవ్ డెమోక్రసీ'

మొదటిపేజీ తరువాయి -

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు.ఇండీ కూటమి ఆధ్వర్యంలో తలపెట్టిన ర్యాలీ లోక్‌భవన్ వద్దకు చేరుకునే సరికి భద్రతా కారణాల దృష్ట్యా పోలీసులు అప్రమత్తమయ్యారు. బారికేడ్లను ఏర్పాటు చేసి నేతలను ముందుకు వెళ్లకుండా నిలువరించారు. దీంతో పోలీసులకు, ఇండీ కూటమి నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అక్కడ కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో మంత్రులు పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, వేం నరేందర్ రెడ్డి లోక్ భవన్ ఎదుట నడిరోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో మంత్రులను అదుపులోకి తీసుకుని డీసీఎంలోకి ఎక్కించి పంజాగుట్ట పీఎస్‌కు తరలించారు."దేశవ్యాప్తంగా ఓటు హక్కును కాపాడుకోవడానికి ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. రాహుల్ గాంధీ చేస్తున్న నిరసనకు మాతో పాటు దేశంలోని ప్రజలు మద్దతు తెలుపుతున్నారు. వెంటనే బీజేపీ స్పందించి ఓటు హక్కును కోల్పోకుండా తగిన చర్యలు తీసుకోవాలి. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌తో రాజీనామా చేయించాలని డిమాండ్ చేస్తున్నాం.మంత్రుల అరెస్ట్‌తో లోక్‌భవన్ ప్రాంగణం మరింత ఉద్రిక్తంగా మారింది. రాజ్యాంగబద్ధమైన సంస్థలను కేంద్రం నిర్వీర్యం చేస్తోందని, ప్రశ్నించే గొంతులను పోలీసులతో నొక్కేయాలని చూస్తోందని అరెస్ట్ అయిన నాయకులు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సౌదీకు విమానాలు రద్దు చేసిన భారత సంస్థలు

మొదటిపేజీ తరువాయి - సౌదీ అరేబియాలో నెలకొన్న తీవ్ర భద్రతాపరమైన ఉద్రిక్తతల నేపథ్యంలో భారతీయ విమానయాన సంస్థలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ప్రముఖ విమానయాన సంస్థలైన ఎయిర్ ఇండియా, ఇండిగో, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్.. సౌదీ రాజధాని రియాద్‌కు నడిపే తమ విమాన సర్వీసులను అక్టోబర్ 10వ తేదీ వరకు రద్దు చేస్తున్నట్లు గురువారం ప్రకటించాయి. ఈ మార్గంలో టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు పూర్తిస్థాయిలో నగదు వాపసు (రిఫండ్) ఇవ్వనున్నట్లు లేదా అదనపు రుసుము లేకుండా ప్రయాణ తేదీని మార్చుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు ఆయా సంస్థలు వెల్లడించాయి.ఇరాన్ మద్దతు గల హౌతీ తిరుగుబాటుదారులు గత కొద్దిరోజులుగా సౌదీ అరేబియాలోని విమానాశ్రయాలు, సైనిక స్థావరాలు, చమురు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో, సౌదీ గగనతలాన్ని తమ సైనిక కార్యకలాపాలకు వేదికగా మార్చుకున్నా




మని, అందువల్ల అంతర్జాతీయ విమానయాన సంస్థల విమానాలు ఈ మార్గంలో ప్రయాణించవద్దని హౌతీలు గురువారం ఉదయం చివరి హెచ్చరిక జారీ చేశారు. ఈ ముప్పును దృష్టిలో ఉంచుకుని విమానయాన సంస్థలు తమ సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించాయి.బుధవారం రియాద్, అభా విమానాశ్రయాలపై హౌతీ తిరుగుబాటుదారులు జరిపిన దాడుల్లో ముగ్గురు పౌరులు మరణించినట్లు సౌదీ అధికారులు ధ్రువీకరిం చారు. ఈ పరిణామాల నేపథ్యంలో రియాద్‌లోని కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయ అధికారులు ప్రయాణికులకు కీలక సూచనలు చేశారు. విమానాశ్రయానికి వచ్చే ముందు తమ విమాన ప్రయాణ స్థితుగతులను తెలుసుకోవడానికి నేరుగా సంబంధిత ఎయిర్‌లైన్స్‌ను సంప్రదించాలని 'ఎక్స్' వేదికగా విజ్ఞప్తి చేశారు."ఈ ప్రాంతంలో వేగంగా మారుతున్న పరిస్థితుల దృష్ట్యా, అక్టోబర్ 10 వరకు రియాద్‌కు విమాన సర్వీసులను రద్దు చేశాం. దీనివల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులకు ఉచిత రీషెడ్యూలింగ్ లేదా పూర్తి రిఫండ్ సౌకర్యం కల్పిస్తున్నాం. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాం" అని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రతినిధి ఒకరు తెలిపారు. తాజా పరిణామాలతో రియాద్ వెళ్లే ప్రయాణికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

## బెంగాల్, బీహార్ తర్వాత తెలంగాణ టార్గెట్



మొదటిపేజీ తరువాయి - ప్రజలు ఇప్పటికైనా మేల్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. లోక్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మహేశ్ గౌడ్ మండిపడ్డారు. దేశవ్యాప్తంగా యథేచ్ఛగా ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. "బీహార్, పశ్చిమ బెంగాల్ తర్వాత ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం తెలంగాణను టార్గెట్ చేసింది. మోదీ, అమిత్ షా పాలనలో గత 12 ఏళ్లలో ప్రజలకు ఏమైనా మేలు జరిగిందా అని ఆలోచించుకోవాలి" అని ఆయన అన్నారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగానే నిరసన తెలుపుతున్నామని స్పష్టం చేశారు.సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆయన్ను పదవి నుంచి తొలగించే వరకు తమ ఉద్యమం ఆగదని తేల్చి చెప్పారు. మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును దేశ ప్రజలు గమనిస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## తెలంగాణలో మండుతున్న ఎండలు



మొదటిపేజీ తరువాయి - కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో గరిష్ఠంగా 37 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డు కాగా, భద్రాచలం, మహబూబ్‌నగర్‌లలో 36.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 35 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించిది. రుతుపవనాల నిష్క్రమణ ప్రభావం వల్లే వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకున్నాయని అధికారులు స్పష్టం చేశారు.రాష్ట్రం నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. గురువారం ఉత్తర, మధ్య తెలంగాణ ప్రాంతాల నుంచి రుతుపవనాలు వెనుదిరిగాయని, శుక్రవారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఇవి పూర్తిగా నిష్క్రమిస్తాయని అధికారులు వివరించారు. దీని ప్రభావంతో రానున్న కొద్దిరోజుల పాటు ఎండల తీవ్రత కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
శుక్రవారం 09 - 10 - 2026

# దుర్గామాత మండపాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

**చౌటుప్పల్ సిఐ జి.మన్మధకుమార్**



**చౌటుప్పల్, అక్టోబర్ 08 ( తొలివార్త ):** చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండల పరిధిలోని గ్రామాలలో దుర్గామాత విగ్రహాల స్థాపన,ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను పోలీసులకు తెలియజేసేందుకు ఆన్‌లైన్ దరఖాస్తు సౌకర్యం అందుబాటులో ఉందని చౌటుప్పల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జి.మన్మధ్ కుమార్ తెలిపారు. మండపాల నిర్వాహకులు తెలంగాణ పోలీస్ సిటిజన్ పోర్టల్‌లో »Online Applicationµ ద్వారా వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. policeportal.tspolice.gov.in అనే పోర్టల్‌లో »Online Applicationµ పై క్లిక్ చేసి మండపానికి సంబంధించిన వివరాలను నమోదు చేయవచ్చన్నారు.దరఖాస్తు అనంతరం లభించే అంగీకార పత్రాన్ని (ూాఎెఎఅశీఒశ్రీవఎస్త్రవఎవత్) డౌన్‌లోడ్ చేసుకోవడంతో పాటు ముద్రించుకునే అవకాశం ఉందన్నారు.మండపాల నిర్వాహకులు,ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని తమ మండపాల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సిఐ కోరారు.

# నేడు చౌటుప్పల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ట్రినిటీ హై స్కూల్ ఆధ్వర్యంలో ఆహ్వానం**




**చౌటుప్పల్, అక్టోబర్ 08 ( తొలివార్త ):** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని చౌటుప్పల్‌లోని ట్రినిటీ హై స్కూల్ (ది స్కూల్ అఫ్ మాస్టర్ మైండ్స్) ఆధ్వర్యంలో గురువారం ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించనున్నారు.ఈ వేడుకలకు అందరినీ ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.మన గొప్ప సంస్కృతి,సంప్రదాయాలను, ఐక్యతా స్ఫూర్తిని చాటేలా ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

**వేడుకల వివరాలు:**

శుక్రవారం 09-10-2026 సమయం: ఉదయం 10:30 గంటల నుండి వేదిక: చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో ఈ రంగురంగుల సంప్రదాయ వేడుకలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని,మీ రాకతో వేడుక మరింత ప్రత్యేకంగా మారుతుందని ట్రినిటీ ఫ్యామిలీ పేర్కొంది.

# సేవ్ డెమోక్రసీ నినాదంతో చలో లోక్‌భవన్

**ఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్**





**భువనగిరి, అక్టోబర్ 08 ( తొలివార్త ):** కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన "సేవ్ డెమోక్రసీ" -- చలో లోక్‌భవన్ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. నెక్లెస్ రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్‌భవన్ వరకు నిర్వహించిన నిరసన ర్యాలీలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ప్రజాస్వామ్య పరిరక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, రాజ్యాంగ విలువల పరిరక్షణకు కట్టుబడి ఉండాలని నినాదాలు^ేశారు. కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతోటి గోపయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన

**మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్ తాటివాని, ఉపసర్పంచ్ లు**





**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 08 ( తొలివార్త ):** బూర్గంపాడు మండల పరిధిలోని కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని కృష్ణ సాగర్ ఎస్సీ కాలనీ గ్రామానికి చెందిన అంతోటి రమేష్ తండ్రిగారైన అంతోటి గోపయ్య అకాల మరణం చెందడంతో, గోపయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మరియు ముసలమడుగు సర్పంచ్ పూణెం సురేంద్ర మరియు కృష్ణసాగర్ సర్పంచ్ తాటి వాణి ఉప సర్పంచ్ భూక్యా మోహన్ రావు,ఈ సందర్భంగా సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, తండ్రిని కోల్పోయిన రమేష్ కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామపంచాయతీ, లో నీ గ్రామస్తులు, మాల జేఏసి కుల సంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ మండలంలోని రెండు గ్రామాలకు క్షయరహిత గ్రామాల గుర్తింపు



**వలిగొండ, అక్టోబర్ 08 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా క్షయవ్యాధి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని 46 గ్రామాలను క్షయవ్యాధి రహిత గ్రామాలుగా గుర్తించారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమంలో ఆయా గ్రామాలకు సంబంధించిన గుర్తింపు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండలానికి చెందిన లింగరాజుపల్లి గ్రామానికి రజత పతకంతో కూడిన ప్రశంసా పత్రం లభించింది. అదేవిధంగా మండాపూర్ గ్రామాన్ని క్షయవ్యాధి రహిత గ్రామంగా ప్రకటిస్తూ గుర్తింపు పత్రాన్ని అందజేశారు. ఆయా గ్రామాల గౌరవ సర్పంచులు కార్యక్రమంలో పాల్గొని సంబంధిత గుర్తింపు పత్రాలను స్వీకరించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్షయవ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ప్రజల సహకారం ఎంతో అవసరమని అధికారులు తెలిపారు. ్షయవ్యాధి లక్షణాలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయవ్యాధిని ముందస్తుగా గుర్తించడం, అవసరమైన వైద్యం అందించడం, మందులను క్రమం తప్పకుండా వినియోగించడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు గ్రామస్థాయిలో నిరంతర పర్యవేక్షణ, ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ద్వారా క్షయవ్యాధి రహిత గ్రామాల లక్ష్యాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. వలిగొండ మండలంలోని లింగరాజుపల్లి, మండాపూర్ గ్రామాలు క్షయవ్యాధి రహిత గ్రామాలుగా గుర్తింపు పొందడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ గుర్తింపు గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# కమ్యూనిటీ స్థలాన్ని కబ్జా చేశామనే ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**కంచరకుంట్ల వెంకటరెడ్డి,రాంరెడ్డి**



**చౌటుప్పల్, అక్టోబర్ 08 ( తొలివార్త ):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 12వ వార్డు కంచరకుంట్ల కాలనీలో కమ్యూనిటీ స్థలాన్ని తాము కబ్జా చేశామంటూ వస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని కంచరకుంట్ల వెంకటరెడ్డి,కంచరకుంట్ల రాంరెడ్డి తెలిపారు.గురువారం వారు పత్రికా ప్రకటన విడుదల చేశారు.తమపై కొందరు స్వలాభం కోసం బురదజల్లుతూ కాలనీవాసులను రెచ్చగొడుతూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని,పత్రికలకు ప్రకటనలు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎలాంటి ఆధారాలు లేకుండా వస్తున్న ఇలాంటి వార్తలను పత్రికా మిత్రులు ప్రచురించవద్దని విజ్ఞప్తి చేశారు.

**మా సొంత స్థలాన్ని చూపి ప్లాట్లు అమ్మారు:**

గతంలో కంచరకుంట్ల శేఖర్ రెడ్డి తండ్రి కంచరకుంట్ల సత్తిరెడ్డి ప్లాట్లు విక్రయించే సమయంలో కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయిస్తామని చెప్పి,తమ పూర్వీకుల నుండి వారసత్వంగా వచ్చిన తమ సొంత భూమిని కమ్యూనిటీ హాల్ స్థలంగా చూపి ప్లాట్లు విక్రయించారని ఆరోపించారు.ఇప్పుడు ఆ స్థలాన్నే కబ్జా చేశామంటూ దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.

**ఆధారాలు చూపించాలి-లేకుంటే పరువు నష్టం దావా:**

నిజంగా కమ్యూనిటీ హాల్ స్థలం ఉంటే దానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు,విక్రయ పత్రాలు చూపించాలని సవాల్ విసిరారు.తమపై నిరాధార ఆరోపణలు చేస్తే చట్టరీత్యా పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు.తమపై ఆరోపణలు చేస్తున్న వ్యక్తులే అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. సర్వే నెం.186లో 21 అడుగుల రోడ్డును కబ్జా చేశారని, డాక్యుమెంట్ నెం. 23/27/2025 తో 160 చ.గజాల ప్రభుత్వ రోడ్డు స్థలాన్ని అమ్మారని, సర్వే నెం.134లో తమకు చెందిన 25 గుంటల భూమిని 179,180 సర్వే నెంబర్లుగా చూపి ప్లాట్లుగా అమ్మారని, సర్వే నెం.228లోని 25 గుంటల ప్రభుత్వ భూమిని 204గా చూపి,సర్వే నెం.204లోని ఒక ఎకరం 22 గుంటల ప్రభుత్వ భూమిని,174,175లోని భూదాన్ భూమిని183గా చూపి ప్లాట్లుగా అమ్మారని పేర్కొన్నారు.వీటన్నింటికీ ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు.గత తొమ్మిదేళ్లుగా కాలనీవాసులకు ఎలాంటి డాక్యుమెంట్లు చూపించకుండా, తాము చౌటుప్పల్ ఆర్డీఓ,మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయగానే నకిలీ డాక్యుమెంట్లను సృష్టించారని ఆరోపించారు.తాము ఎక్కడా కమ్యూనిటీ హాల్ స్థలాన్ని కబ్జా చేయలేదని,తమ వద్ద చట్టపరమైన ఆధారాలన్నీ ఉన్నాయని,వాటిని కాలనీవాసులకు,అధికారులకు చూపించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ప్రభుత్వ భూములను అమ్ముకుంటూ ప్రజలను మోసం చేస్తున్న వారి మాటలు నమ్మి కాలనీవాసులు మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో

**ఢిల్లీ పోలీసులు చేసిన లాఠీ చార్జి రాహుల్,**

**ప్రియాంక గాంధీల అరెస్టుకు రాస్తారోకోలు**



**మణుగూరు, అక్టోబర్ 08 ( తొలివార్త ):** ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ అంశంపై,నిరసనలు,తెలుపుతూ,కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్, సి ఈ సి, జ్ఞానేష్ కుమార్, ఉద్యోగ బాధ్యతల నుండి తొలగించాలని ఎన్నికల కమిషనర్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు,ఎంపీ రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ, సహచార ఎంపీలు, మరియు ప్రతిపక్ష ఎంపీలను, పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనకు, ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం, రఘురాం రెడ్డి పై, కేంద్ర ఢిల్లీ పోలీసులు చేసిన లాఠీ చార్జి పై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఖండిస్తూ నిరసనలు రాస్తారోకోలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు. మణుగూరు పట్టణంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు తెలంగాణ ఎస్టి సంక్షేమ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చి ఆందోళన, నిరసనలు కార్యక్రమాలు చేపట్టి.మణుగూరు అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన ధర్నా, రాస్తారోకో,కార్యక్రమాల్లో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే,తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు తో పాటు కాంగ్రెస్ శ్రేణులు సంఘీభావం తెలిపారు. అనంతరం పట్టణంలో నిర్వహించిన నిరసన ర్యాలీలోనూ ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే,పాయం, మాట్లాడుతూ ,ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని తెలుపుతూ. ఓటర్ల జాబితాకు సంబంధించిన అంశాలపై కాంగ్రెస్ పార్టీతో సహా ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగేలా పారదర్శకత పాటించాల్సిన అవసరం ఉందన్నారు.ఢిల్లీలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు ప్రతిపక్ష ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకోవడంపై కానీ అదేవిధంగా ఢిల్లీలో పోలీసులు, ఖమ్మం జిల్లా ఎంపీ రఘురాం రెడ్డి పై చేసిన లాఠీ చార్జీని, తీవ్రంగా ఖండిస్తున్నానని, సిగ్గుచేటని ఇది సరైన పద్ధతి కాదని ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి నిరసనలు ధర్నాలు చేసే స్వేచ్ఛ ఉన్నదని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, తెలిపారు. ప్రజల ఓటు హక్కు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, లు ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నారని, ఎమ్మెల్యే అన్నారు.మణుగూరు పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి ప్రధాన అంబేద్కర్ సెంటర్‌లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అదేవిధంగా మణుగూరు పట్టణంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కురం రవి ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, దొబ్బల వెంకటప్పయ్య, కూచిపూడి బాబు గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల, పట్టణ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు, ఐ ఎన్ టి యు సి, నాయకులు, లారీ యూనియన్ ప్రతినిధులు, బొగ్గు ముఠా కార్మికులు, గుమాస్తాల సంఘలు యూనియన్ నాయకులు మహిళా సోదరీమణులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ జి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10 నుంచి 18 వరకు వేడుకలు

**కొత్తగూడెం జనసేన పార్టీ కార్యాలయంలో 9 రోజులు**

**ఘనంగా బతుకమ్మ సంబరాలు**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 08 ( తొలివార్త ):** కొత్తగూడెం పట్టణంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఈ ఏడాది కొత్తగూడెంలో తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు డా. జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రకటించింది.గత ఐదేళ్లుగా కొత్తగూడెం నియోజకవర్గంలో నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలను ఈ ఏడాది మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. అక్టోబర్ 10, శనివారం నుంచి అక్టోబర్ 18, ఆదివారం వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో బతుకమ్మ,సంబరాలు,నిర్వహించనున్నారు.ఈ వేడుకల్లో డా. జీఎస్ఆర్ చారిటబుల్,ట్రస్ట్,వ్యవస్థాపకులు, జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్,సెక్రటరీ,వరంగల్--ఖమ్మం-- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, తెలంగాణ మాజీ హెల్త్ డైరెక్టర్ డా. గడల,శ్రీనివాసరావు,పాల్గొననున్నారు.అని తెలిపారు.వేడుకల్లో భాగంగా ప్రతిరోజూ అత్యుత్తమంగా అలంకరించిన బతుకమ్మకు పట్టుచీరను ప్రథమ బహుమతిగా, మరో నలుగురు మహిళలకు ప్రోత్సాహక బహుమతులను ఎమ్మెల్సీ అభ్యర్థి గల శ్రీనివాసరావు చేతుల మీదుగా,అందజేయనున్నారు.బతుకమ్మ అంటే కేవలం పండుగ.. కాదు.. తెలంగాణ, ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, మన సంస్కృతికి నిలువెత్తు... ప్రతీక....ఈ వేడుకల్లో కొత్తగూడెం నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం. అని జనసేన పార్టీ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమ వివరాలు,తేదీలు: అక్టోబర్ 10--18, 2026 సమయం: ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి,వేదిక: జనసేన పార్టీ జిల్లా కార్యాలయం, హెచ్‌పీ గ్యాస్ గోడౌన్ లైన్,విద్యానగర్,కాలనీ,కొత్తగూడెం.సంప్రదించవలసిన నంబర్: 9701048341,రండి,భక్తిశ్రద్ధలతో బతుకమ్మ ఆడుదాం! మన తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను ఘనంగా చాటుదాం!డా. గడల శ్రీనివాసరావు,డా. జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్, ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు.

# తుమ్మల చెరువును సందర్శించి పర్యాటక ప్రాంత అభివృద్ధిపై దృష్టి

**జిల్లా డిపిఓ అనూష**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 08 ( తొలివార్త ):** అశ్వాపురం మండలం లో ప్రసిద్ధి చెందిన కాకతీయుల కాలంనాటి తుమ్మలచెరువు,ను గురువారం నాడు జిల్లా పంచాయతీ అభివృద్ధి శాఖ అధికారిని అనూష. సందర్శించినారు. తుమ్మల చెరువులో బోటింగ్,పర్యాటక ప్రాంత అభివృద్ధి,పై దృష్టి సారించినట్లు తెలుస్తుంది. పలు అంశాలపై,మండల ఎంపీడీవో ముత్యాలరావు తో చర్చించిన జిల్లా డిపిఓ అనూష.ఈ కార్యక్రమంలో తుమ్మలచెరువు గ్రామపంచాయతీ సర్పంచ్ ఎట్టి నరేష్, సెక్రెటరీ దినేష్ కుమార్, పంచాయతీ సిబ్బంది మరియు బోటింగ్ నిర్వాహకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు,కు స్థానిక యువతకు సైబర్ నేరాలపై అవగాహన



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 08 ( తొలివార్త ):** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. అశ్వాపురం సీఐ సీహెచ్ ఎల్లయ్య ఆదేశాల మేరకు బుధవారం అశ్వాపురం మండల కేంద్రంలో ఏఎస్ఐ రామచంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, యువతకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ మోసాల తీరుపై వివరించి, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులకు స్పందించవద్దని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఆటో డ్రైవర్లు యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వేళ గోదావరిలో దూకిన యువకుడు అతని ప్రాణాలను కాపాడిన

**భద్రాచలం పట్టణ సిఐ సట్ల రాజు ప్రశంసలు వెల్లువ**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 08 ( తొలివార్త ):** భద్రాచలం - సారపాక మధ్య గల బ్రిడ్జి నుంచి అర్ధరాత్రి వేళ ఒక యువకుడు గోదావరిలో.. దూకగా... గురువారం రాత్రి ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డాడు. వివరాలలోకి వెళితే... దుమ్ముగూడెం మండలం గోవిందపురం గ్రామానికి చెందిన జంపన్న అనే 20 సంవత్సరాల గల యువకుడు మద్యం మత్తులో బ్రిడ్జిపై నుంచి గోదావరిలో నదిలోకి దూకాడు. అదృష్టవశాత్తు బండరాళ్లు ఏమి తగలకుండా నీళ్లలో పడ్డాడు. అప్పటికే స్పృహ కోల్పోయిన జంపన్న గోదావరి ఉధృతికి కొట్టుకువెళ్లి మధ్యలో గల ఇసుక దీవిలో ఆగాడు. సుమారు రాత్రి రెండు గంటల సమయంలో మెలుకువ వచ్చి బిగ్గరగా అరుస్తుండగా.. చుట్టుపక్కల ప్రజలు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న భద్రాచలం పట్టణ సిఐ సట్ల రాజు ఘటన స్థలానికి చేరుకొని గజ ఈతగాడు కరుకు ప్రసాద్ సహాయంతో యువకుడిని ఒడ్డుకు తీసుకుని వచ్చారు. చికిత్స కొరకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కు తరలించగా క్షేమంగానే ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. యువకుడి మరల ఏమైన అఘాయిత్యానికి పాల్పడతాడనే ఉద్దేశంతో పోలీస్ స్టేషన్ కు తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు రాగానే కౌన్సిలింగ్ ఇచ్చి పంపనున్నట్లు సిఐ సట్ల రాజు వెల్లడించారు. అర్ధరాత్రి సమయంలో యువకుడు గోదావరిలో దూకిన సమాచారం, భద్రాచలం పట్టణ సీఐ సట్ల, రాజు, కి తెలియగానే తక్షణమే స్పందించి సమయస్ఫూర్తితో పోలీస్ సిబ్బందితో గోదావరి నది వద్ద స్థలానికి చేరుకొని యువకుడి, ప్రాణాలను కాపాడటం పట్ల అర్ధరాత్రి వేళ ప్రత్యేక చొరవ తీసుకున్న సీఐ రాజును, భద్రాచలం ప్రజలు పలువురు రాజకీయ నాయకులు ప్రశంసించారు.

# పాల్వాయిలో HDPS పత్తి సాగుపై రైతులకు అవగాహన



గుర్రంపోడు **అక్టోబర్ 08 ( తొలివార్త ):** గుర్రంపోడు మండల పరిధిలోని పాల్వాయి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అధిక సాంద్రత పత్తి సాగు విధానం (HDPS)పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రంపోడు వీూూ మాధవరెడ్డి మాట్లాడుతూ సరైన మొక్కల సాంద్రత, ఎరువుల యాజమాన్యం, కలుపు నివారణ, పురుగు--తెగుళ్ల నియంత్రణ వంటి శాస్త్రీయ పద్ధతులను పాటిస్తే పత్తిలో మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. AEOలు పి. భగీరథ, హాఫీదా, మనోజ్ రైతులకు HDPS సాగు విధానంపై వివరించారు. కార్యక్రమంలో పలువురు పత్తి రైతులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో మిత్రపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసనలు రాస్తారోకోలు

**కేంద్ర మోడీ ప్రభుత్వం ఢిల్లీ పోలీసుల తీరుపై**

**ఆగ్రహం వ్యక్తం మిత్రపక్ష పార్టీల నాయకులు**






**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 08 ( తొలివార్త ):** బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం, సర్, పేరుతో ప్రజల ఓట్లను తొలగించి, కేంద్రం లో ఎన్నికల కమిషనర్ సిఇసి జ్ఞానేశ్ కుమార్, అమిత్ షా మోడీ, లా, ఏజెంట్గా వ్యవహరిస్తూ వారి కనుసనలలో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని, ప్రజల ఓట్లను తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ' సర్' ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని, కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను బర్తరఫ్ చేయాలని, వారు డిమాండ్ చేస్తూ సర్ ప్రక్రియలో అక్రమంగా తొలగించిన ఓట్లను తక్షణమే పునరుద్ధరించాలని, కోరారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు పై, ప్రతిపక్ష ఎంపీలపై అదేవిధంగా ఖమ్మం జిల్లా ఎంపీ రఘురాం రెడ్డి పై కేంద్రంలో అమిత్ షా, ఢిల్లీ పోలీసులతో, లాటి చార్జీ చేయించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు సిపిఐ సిపిఎం ప్రతిపక్ష పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు.ప్రతిపక్ష ఎంపీలపై పార్టీ నాయకులపై, కేంద్ర ప్రభుత్వం చేసిన దాడి అప్రజాస్వామికం అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నిరసనలు పెద్ద ఎత్తున రాస్తారోకోలు ప్రదర్శనలు, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీలు, వివిధ ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో కొత్తగూడెం ఓల్డ్ డిపో సెంటర్ నుండి రైల్వేస్టేషన్ సెంటర్ వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ పాదయాత్ర చేసి అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, వివిధ పార్టీల మిత్రపక్షాల నాయకులతో పాటు, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల,మాట్లాడుతూ సర్ పేరుతో బి.జె.పి. కేంద్ర ప్రభుత్వం, దేశ ప్రజల ఓట్లను మరియు ప్రతిపక్ష పార్టీల ఓట్లు తొలగించి, తిరిగి మరోసారి గద్దెనెక్కాలనే కుటిల, రాజకీయాలు బిజేపి పాల్పడుతున్నదని కొత్వాల ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం సర్ పేరుతో ఓట్ల తొలగింపు చేస్తున్న ప్రక్రియపై ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రతిపక్షాల ఎంపీలు బుధవారం ఆందోళన చేస్తున్న,కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపి,లు, ప్రియాంకగాంధీ, మరియు ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురామ్‌రెడ్డి, లపై, ఢిల్లీ పోలీసులు లాటి ఛార్జ్ చేయడంపై దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని భద్రాది కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి అమిత్ షా, కనుసన్నలలో కేంద్ర ప్రభుత్వం పోలీసులు ఎన్నికల అధికారులు నడుస్తున్నారని ఈ సరైన పద్ధతి కాదని ప్రజలు త్వరలో బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లో ఉన్నాయని కొత్వాల శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏది ఏమైనా కానీ, సర్ ' పై ఆందోళన కార్యక్రమాలు, ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్,ను, ఉద్యోగ బాధ్యతలు నుండి తొలగించేవరకు,కాంగ్రెస్ పార్టీ,తో కలిసి మిత్రపక్షాల పార్టీ నాయకులు పోరాటం ఆగదని కొత్వాల శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున మిత్రపాక్షాల పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాచలం పట్టణంలో బౌలాంతస్తులు కడుతున్న పట్టించుకోని అధికారులు

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన కమిటీ కెచ్చల కల్పన**





**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 08 ( తొలివార్త ):** ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం పట్టణంలో ఏదేచ్ఛగా సాగుతున్న బౌలాంతస్తుల నిర్మాణాలు పేక మెడల కూలిపోయిన అందులో కార్మికులు చనిపోయిన మొద్దు నిద్ర లేనని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాచలం డివిజన కమిటీ సభ్యులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గిరిజన వెల్ఫేర్ ప్రాజెక్ట్ అధికారి పిఓ ఐటిడిఏ భద్రాచలం సబ్ కలెక్టర్,మేజర్,గ్రామపంచాయతీ భద్రాచలం వివో, ఇన్ని బౌలాంతస్తులు నిర్మాణాలు జరుగుతున్న ఒకపక్క జిసిసి గోడాముకు సంబంధించిన భూమిని కబ్జా చేసి భవనాలు నిర్మిస్తున్న శాంతి నగర్ కాలనీలో చెరువు నాలాను పూడ్చి బిల్డింగులు కడుతున్న అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడం ప్రజలను ఆశ్చర్యపరుస్తుంది, అధికారులకు ఏమైనా ముడుపులు ముట్టాయా అని భద్రాచలం పట్టణంలోని ప్రజలలో ఆలోచనలు కలుగుతున్నాయి. ముఖ్యంగా చర్లలో రోడ్డు నందు జక్కం ప్రసాద్ మెడికల్ షాపు కుడి ఎడమ పక్క 2 రెండు నిర్మాణాలు జరుగుతున్నాయి హరిత హోటల్ పక్కన ఒక్క నిర్మాణం, జరుగుతుంది1సీతారామచంద్రస్వామి ఆలయం తూర్పు వైపు నాలుగు అంతస్తుల 4 నిర్మాణం జరుగుతుంది,భద్రాచలం సబ్ జైలుకు తాహసిల్దార్ కార్యాలయం కు కూత వేటు,దూరంలో నాలుగు మూడు 4 3 అంతస్తులు నిర్మాణం జరుగుతుంది, రాజపేట టీవీఎస్ షోరూం పక్క సందులో ఒక నిర్మాణం జరుగుతుంది,యు బి రోడ్ లో రెడ్డమ్మ కర్రీ పాయింట్ ఎదురుగా నిర్మాణం జరుగుతుంది1చర్ల రోడ్డు స్వరాజ్ ట్రాక్టర్ షోరూమ్ పక్కన బిల్డింగు ఒకటి నిర్మాణం జరుగుతుంది లంబాడీ కాలనీలో మండల పరిషత్ స్కూలు పక్కన ఒక బిల్డింగు నిర్మాణం జరుగుతుంది బౌలాంతస్తులు, ఇంత జరుగుతున్న, భద్రాచలంలోని, అధికారులు, నిమ్మకనీరెత్తినట్టుగా ఉండటం సరి కాదని వారు అన్నారు. ఏదైనా బిల్డింగు కూలి కార్మికులకు, కానీ పక్కన ఉన్నటువంటి ఇండ్లకు జరగరాని ప్రమాదం జరిగితే, దానికి బాధ్యులు ఎవరని నాయకులు ప్రశ్నించారు? గతంలో కూడా బౌలాంతస్తు కూలి, ఘోర ప్రమాదం జరిగిందని వారు గుర్తు చేశారు. కూడి ఈ పైన తెలిపిన అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుంది ఏజెన్సీ చట్టాలను డ్యూటీ చేస్తూ అధికారులు ప్రజాప్రతినిధులు డబ్బులు ఉన్నవాళ్ల పక్షాన మాట్లాడుతున్నారని ఇంత జరుగుతున్న అధికారులు చర్య తీసుకోకపోవడం లో అంతరాయం ఏమిటి ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉంది ఈ బౌలాంతస్తులను ఆపకపోతే వారం రోజుల్లో సంబంధిత ఎస్టి ఎస్సి కమిషనర్ భవన నిర్మాణాల మంత్రిని పంచాయతీరాజ్ శాఖ మంత్రిని జిల్లా కలెక్టర్ ని, సంబంధిత శాఖ అధికారులను, కలుస్తామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేస్తామని అధికారులను హెచ్చరించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాచలం డివిజన్ కమిటీ కార్యదర్శి కెచ్చల కల్పన వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి దాసరి సాయిబాబు డిమాండ్ చేశారు. అక్రమ కట్టడా బహుళ అంతస్తులు నిర్మాణాలను అధికారులు తక్షణమే స్పందించి ఆఫ్ చేయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. భద్రాచలం పాత మార్కెట్ పక్కన జిసిసి స్థలాన్ని ప్రభుత్వం తీసుకొని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# సీఎస్ఐఆర్ సీసీఎంబీ శాస్త్రవేత్తల సమావేశం, విత్తనాల పంపిణీ

**అదనపు కలెక్టర్ భాస్కరరావు**





**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 08 ( తొలివార్త ):** (తొలి వార్త) జిల్లా ప్రతినిధి హైదరాబాద్‌లోనిసీఎస్ఐఆర్–సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మాయిపల్లిలోని సీసీఎంబీ అనెక్స్–III కేంద్రంలో శాస్త్రవేత్తల సమావేశం మరియు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా రైతులు, 100 మందికి పైగా సీసీఎంబీ శాస్త్రవేత్తలు, పరిపాలనా సిబ్బంది మరియు అధికారులు పాల్గొన్నారు. శాస్త్రీయంగా అభివృద్ధి చేసిన అధిక దిగుబడినిచ్చే, వాతావరణ మార్పులను తట్టుకునే పంట రకాలను రైతులకు పరిచయం చేసి, వాటి సాగును ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, జిల్లా యంత్రాంగం, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు రైతులు పాల్గొని పరస్పరం అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ వినయ్ కె. నందికూరి, డైరెక్టర్, సీఎస్ఐఆర్–సీసీఎంబీ; ఎ. భాస్కర్ రావు, ఐ ఏ ఎస్, అదనపు కలెక్టర్; రమణారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి; ఉపేందర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/ఆర్డీఓ; శ్రీమతి జి. శ్రీవాణి, బొమ్మాయిపల్లి కౌన్సిలర్; డాక్టర్ హితేంద్ర కె. పటేల్, చీఫ్ సైంటిస్ట్; శ్రీ దేవిదాస్ నిఖార్, ఇంజనీర్; శ్రీ సి. శ్యామ్ సుందర్, జశీూ, సీసీఎంబీ; మరియు డాక్టర్ మహమ్మద్ ఇద్రిస్, చీఫ్ సైంటిస్ట్, సీఎస్ఐఆర్–సీసీఎంబీ తదితరులు హాజరయ్యారు.జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు సీఎస్ఐఆర్–సీసీఎంబీ డైరెక్టర్ డాక్టర్ వినయ్ కె. నందికూరి, బొమ్మాయిపల్లిలోని సీఎస్ఐఆర్–సీసీఎంబీ భూమికి సంబంధించిన టైటిల్ బదలాయింపు ప్రక్రియలో సహకరించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ మరియు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు బొమ్మాయిపల్లిలోని సీసీఎంబీ కేంద్రం భవిష్యత్తులో సంస్థ శాస్త్రీయ, పరిశోధనా కార్యకలాపాల విస్తరణకు కీలకంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కేంద్రం విస్తరణ ద్వారా భువనగిరి మరియు పరిసర ప్రాంతాల్లో కొత్త ఉపాధి అవకాశాలు ఏర్పడటంతో పాటు ప్రాంతీయ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడే అవకాశం ఉందని తెలిపారు.సుస్థిర, వాతావరణ అనుకూల వ్యవసాయంపై దృష్టికార్యక్రమంలో ఎ. భాస్కర్ రావు, ఐఏఎస్ అదనపు కలెక్టర్, సుస్థిర వ్యవసాయం ప్రాధాన్యతను వివరించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం కలిగిన పంట రకాలను రైతులు సాగు చేయాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు.శాస్త్రీయ పరిశోధనల ద్వారా అభివృద్ధి చేసిన వాతావరణ అనుకూల, అధిక దిగుబడినిచ్చే మరియు డయాబెటిస్‌కు అనుకూలమైన పంట రకాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. రైతులు ఈ మెరుగైన రకాలను సాగు చేసి శాస్త్రీయ పురోగతిని వ్యవసాయంలో ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ రమణారెడ్డి, కొత్త అధిక దిగుబడి పంట రకాలపై రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ పంటల దిగుబడుల కొనుగోలుకు జిల్లా యంత్రాంగం అవసరమైన సహకారం అందిస్తుందని రైతులకు భరోసా ఇచ్చారు.అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/ఆర్డీఓ శ్రీ ఉపేందర్ రెడ్డి, శాస్త్రీయ పరిశోధనలను రైతులకు చేరువ చేయాల్సిన ప్రాముఖ్యతను వివరించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారంగా కొత్త, మెరుగైన పంట రకాలను అభివృద్ధి చేయాలని సీఎస్ఐఆర్–సీసీఎంబీ శాస్త్రవేత్తలను కోరారు.సీఎస్ఐఆర్–సీసీఎంబీ -- ఐసీఏఆర్–ఐఐఆర్ఆర్ సహకారం డాక్టర్ హితేంద్ర కె. పటేల్, చీఫ్ సైంటిస్ట్, సీఎస్ఐఆర్–సీసీఎంబీ, సీఎస్ఐఆర్–సీసీఎంబీ మరియు ఐసీఏఆర్–ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ ( ఐ సి ఏ ఆర్ -I ఐ ఐ ఆర్ ఆర్ ) సంయుక్తంగా అభివృద్ధి చేసిన వరి రకాల గురించి రైతులకు వివరించారు.ఈ రకాల ప్రత్యేకతలు, వాటి ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. ప్రయోగశాలలో జరుగుతున్న శాస్త్రీయ పరిశోధనలను రైతుల పొలాలకు తీసుకెళ్లి, వాటి ప్రయోజనాలను నేరుగా రైతులకు అందించడం ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.150 మందికి పైగా రైతులకు వరి విత్తనాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సీఎస్ఐఆర్–సీసీఎంబీ మరియు ఐసీఏఆర్–ఐఐఆర్ఆర్ సంయుక్తంగా అభివృద్ధి చేసిన వరి విత్తనాలను 150 మందికి పైగా రైతులకు పంపిణీ చేశారు.మెరుగైన పంట రకాలను క్షేత్రస్థాయిలో రైతులు స్వీకరించేలా చేయడం, శాస్త్రీయ పరిశోధనలను రైతుల అవసరాలకు అనుసంధానం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది.ఈ కార్యక్రమం రైతులు మరియు శాస్త్రవేత్తల మధ్య ప్రత్యక్షంగా పరస్పర చర్చకు మంచి వేదికగా నిలిచింది. రైతులు కొత్త పంట రకాల గురించి తెలుసుకోవడంతో పాటు, రైతులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలు మరియు అవసరాలను శాస్త్రవేత్తలు తెలుసుకునే అవకాశం కలిగింది.డాక్టర్ మహమ్మద్ ఇద్రిస్, చీఫ్ సైంటిస్ట్, సీఎస్ఐఆర్–సీసీఎంబీ, కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన జిల్లా యంత్రాంగం, వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, సీసీఎంబీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.శాస్త్రీయ పరిశోధనలను రైతులకు చేరువ చేయడంలో సీఎస్ఐఆర్–సీసీఎంబీ, జిల్లా యంత్రాంగం మరియు రైతుల మధ్య సమన్వయం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రయోగశాల నుంచి పొలాలకు శాస్త్రీయ ఆవిష్కరణలను తీసుకెళ్లేందుకు భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకారాన్ని కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమం వాతావరణ అనుకూల వ్యవసాయం, పంటల ఉత్పాదకత పెంపు, సుస్థిర జీవనోపాధి మరియు శాస్త్రీయ ఆధారిత గ్రామీణ అభివృద్ధి దిశగా సీఎస్ఐఆర్–సీసీఎంబీ, జిల్లా యంత్రాంగం మరియు రైతుల మధ్య మరింత బలమైన సహకారాన్ని కొనసాగించాలనే సంకల్పంతో ముగిసింది.

# జామాయిల్ వ్యర్థాల రవాణాలో నిర్లక్ష్యం.. ప్రమాదం అంచున వాహనదారులు

**బాడీ లెవెల్ దాటి అధిక లోడింగ్**

**కవరింగ్ లేకుండానే వ్యర్థాల తరలింపు**

**వెనుక వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు**

**ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?**



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు అక్టోబర్ 08 ( తొలివార్త ):** లక్ష్మీపురం నుంచి ఐటీసీ వైపు జామాయిల్ కర్ర వ్యర్థాలను తరలిస్తున్న ట్రాక్టర్లపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టర్ బాడీ లెవెల్‌కు మించి భారీగా వ్యర్థాలను లోడ్ చేసి, ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా రహదారిపై తరలిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. జామాయిల్ కర్ర వ్యర్థాలు లూజ్ మెటీరియల్ కావడంతో ట్రాక్టర్‌లో అధికంగా లోడ్ చేసినప్పుడు గాలి వేగానికి అవి పైకి ఎగిరి వెనుక వచ్చే వాహనాలపై పడుతున్నాయని వాహనదారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుల కళ్లలో వ్యర్థాలు పడటంతో వాహనాలను అదుపు చేసుకోవడం కష్టంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారిగా వ్యర్థాలు కళ్లలో పడితే వాహనం అదుపుతప్పి ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లూజ్ మెటీరియల్, వ్యర్థ పదార్థాలను రవాణా చేసే సమయంలో వాహనం బాడీ లెవెల్‌కు మించి లోడ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, వ్యర్థాలు రోడ్డుపైకి ఎగిరిపడకుండా టార్పాలిన్‌తో పూర్తిగా కప్పి రవాణా చేయాల్సిన అవసరం ఉంది. అయితే, లక్ష్మీపురం నుంచి ఐటీసీకి వెళ్తున్న కొన్ని ట్రాక్టర్లలో మాత్రం అధిక లోడింగ్‌తో పాటు సరైన కవరింగ్ లేకుండానే రవాణా జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధిక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ల నుంచి వ్యర్థాలు రోడ్డుపై పడటం వల్ల వెనుక వచ్చే వాహనదారులకు ఎదురుగా వస్తున్న ట్రాఫిక్‌ను గమనించడంలో కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో ఇలాంటి వాహనాలు ప్రయాణించడం మరింత ప్రమాదకరంగా మారుతోందని పేర్కొంటున్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐటీసీకి వ్యర్థాలను తరలిస్తున్న వాహనాల విషయంలో సంబంధిత యాజమాన్యం, కాంట్రాక్టర్లు, వాహన యజమానులు భద్రతా ప్రమాణాలను పాటించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. రవాణా సమయంలో ఎలాంటి ప్రమాదం జరిగినా ప్రజల ప్రాణాలకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. "ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే.. ప్రమాదం జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలి" అని స్థానికులు కోరుతున్నారు. అధిక లోడుతో, కవరింగ్ లేకుండా వ్యర్థాలను తరలిస్తున్న వాహనాలను సంబంధిత అధికారులు తనిఖీ చేసి, నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ జామాయిల్ వ్యర్థాల రవాణాలో బాడీ లెవెల్‌కు మించి లోడింగ్ చేయకుండా, తప్పనిసరిగా టార్పాలిన్ కవరింగ్‌తోనే రవాణా చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## కరెంట్ కోతలతో రైతుల ఆవేదన

# వ్యవసాయ పంట బోర్లకు విద్యుత్ సరఫరా చేయాలని

**అశ్వాపురం సబ్‌స్టేషన్ సిబ్బందికి వినతి పత్రం అందజేసిన రైతులు**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 08 ( తొలివార్త ):** ఎల్ నినో ప్రభావంతో వర్షాలు కురవకపోవడం,తీవ్రమైన ఎండల తీవ్రతతో వేసిన రైతుల పంటలకు తీవ్ర నష్టం, కనీసం వ్యవసాయ భూములలో ఉన్నటువంటి బోరులు, పోరు బావులు, ఉన్నాకానీ సాగు లో ఉన్న వ్యవసాయ పంటలకు సాగునీటి కోసం సరైన వేళలో విద్యుత్ సరఫరా చేయడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు స్పందించి విద్యుత్ సరఫరా,చేయాలని.అశ్వాపురం మండలంలో పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో బోర్ల, తో సాగునీటి ద్వారా వాటిని కాపాడుకునేందుకు విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ మండలంలోని రైతులు గురువారం అశ్వాపురం సబ్‌స్టేషన్ సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. సాగునీటి కోసం విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందని అశ్వాపురం మండలంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విద్యుత్ సరఫరా అందించి పంటలను కాపాడేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ సబ్ స్టేషన్ సిబ్బందిని కోరారు.

## రైతులకు నాణ్యమైన 24 గంటల

# కరెంటు ఇవ్వాలి కల్లూరి రామచంద్రారెడ్డి

**ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం**



**తుర్కపల్లి, అక్టోబర్ 08 ( తొలివార్త ):** రైతులకు నాణ్యమైన 24 గంటల కరెంటు ఇవ్వాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన 24 గంటల కరెంటు ఇవ్వాలని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు అందజేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో 8 గంటలు కూడా కరెంటు ఇవ్వడం లేదని, రైతుల పంటలు ఎండిపోయి ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే 18 గంటల విద్యుత్తును అందజేయాలని డిమాండ్ చేశారు. ఎల్నినో ప్రభావంతో విద్యుత్ సరిగ్గా లేక పంటలు ఎండిపోయి రైతులు ఆందోళనకు గురి అవుతున్నారని, ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంటును అందజేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో పూర్తిగా విఫలమైందని అన్నారు. రైతే రాజు అని నమ్మే ప్రభుత్వాలు రైతులకు కరెంటు ఇవ్వక హరిగోశలు పెడుతున్నారని అన్నారు. రాబోవు కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులే గట్టిగా బుద్ధి చెప్తారని అన్నారు .ఇప్పటికైనా రైతులకు నాణ్యమైన కరెంటును ఇచ్చి వారి పంట పొలాలను కాపాడి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్ ,మాజీ ఎంపీపీ బబ్బురి రవీంద్రనాథ్ గౌడ్, సర్పంచులు శీతరాజు, బద్దు నాయక్ ,పుట్ట సాయిలు, మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్, రాజేష్ నాయక్, మాజీ సర్పంచులు పోగుల ఆంజనేయులు, సురేష్, మహేందర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు రహమత్, గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని సత్తయ్య, ఉప సర్పంచ్ గోనె జహంగీర్, నాయకులు భూక్య రవీందర్ నాయక్ ,నల్ల శ్రీకాంత్, బాల్ లింగం, కల్లూరి శ్రీనాథ్, కోండ్ర ముత్యాలు, ఓర్సు బిక్షపతి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఉరివేసుకొని యువకుడు మృతి చెందినాడు



**వలిగొండ, అక్టోబర్ 08 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉరివేసుకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. వలిగొండ మండలం ఏదుల్లగూడెం గ్రామానికి చెందిన జంగిటి కర్ణాకర్ (25) గురువారం ఉదయం సుమారు ఆరు గంటల సమయంలో గ్రామ శివారులోని నోముల రామచంద్రకు చెందిన వ్యవసాయ భూమిలో వేపచెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. మృతుడు ఇంటర్ వరకు చదువుకొని అనంతరం చదువు మానివేసి కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. గత కొంతకాలంగా మద్యానికి బానిసై తరచూ మద్యం సేవించేవాడని పోలీసులు తెలిపారు. మద్యం సేవించవద్దని కుటుంబ సభ్యులు పలుమార్లు మందలించినప్పటికీ వినేవాడు కాదని మృతుడి తండ్రి జంగిటి బిక్షపతి తెలిపాడు. రెండు రోజుల క్రితం మద్యం సేవించేందుకు డబ్బులు అడగగా, తండ్రి డబ్బులు లేవని మందలించడంతో తన వద్ద ఉన్న సెల్‌ఫోన్‌ను విక్రయించి మద్యం సేవించినట్లు తెలిపారు. అనంతరం కొత్త సెల్‌ఫోన్ కొనుగోలు చేసేందుకు డబ్బులు అడగగా కుటుంబ సభ్యులు డబ్బులు లేవని చెప్పడంతో మనస్తాపానికి గురై ఉరివేసుకొని మృతి చెందినట్లు తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు వలిగొండ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# టీబీ (క్షయ) రహిత గ్రామపంచాయతీగా పాల్వాయి



**గుర్రంపోడు అక్టోబర్ 08 ( తొలివార్త ):** టీబీ (క్షయ) రహిత గ్రామ పంచాయతీగా ఎంపికైన పాల్వాయి గ్రామానికి ప్రశంస పత్రశీ లభించింది. నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్వాయి గ్రామ సర్పంచ్ బైరెడ్డి సత్యనారాయణకు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. గ్రామంలో టీబీ నియంత్రణ, ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసినందుకు గ్రామపంచాయతీకి ఈ గుర్తింపు లభించినట్లు తెలిపారు. టీబీ రహిత గ్రామంగా పాల్వాయికి గుర్తింపు రావడం గ్రామ ప్రజలకు గర్వకారణమని సర్పంచ్ బైరెడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. భవిష్యత్‌లోనూ గ్రామ ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## తెలంగాణ భవన్ లో సింగరేణి

# కార్మికుల సమస్యల పై సమావేశంలో పాల్గొన్న

**మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**




**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 08 ( తొలివార్త ):** హైదరాబాద్ లో గురువారం నాడు సింగరేణి కార్మికుల సమస్యలపై, విస్తృతస్థాయి సమావేశం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అధ్యక్షతన తెలంగాణ భవన్ లో జరిగింది.ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మరియు పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, హాజరయ్యారు. మణుగూరు నుండి బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల సింగరేణి కాలరీస్ యూనియన్ నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ శత రుద్ర సహిత మహా చండీయాగం కరపత్రాల ఆవిష్కరణ

**శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ మరియు ప్రముఖులు**





**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు అక్టోబర్ 08 ( తొలివార్త ):** బూర్గంపాడు మండలం సారపాక లోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో శ్రీ శ్రీ శ్రీ శత రుద్ర సహిత మహా చండీయాగంకు సంబంధించిన కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. ఈ కర పత్రాల కార్యక్రమం ను గ్రామ సర్పంచ్ కిశోర్ శివరాం నాయక్, ఉప సర్పంచ్ కన్నదారి రమేష్, ఐటిసి టియన్ ఆర్ యు టియుసి అధ్యక్షులు కనకమేడల హరి ప్రసాద్, గొలమారి రత్నరెడ్డి చేతుల మీదుగా కరపత్రాల ఆవిష్కరణ ఘనంగా జరిగింది. వారు మాట్లాడుతూ లోకం సుభిక్షంగా ఉండాలని, లోక కళ్యాణార్ధం చేస్తున్నటువంటి ఈ కార్యక్రమంలో మమ్ములను భాగస్వామ్యం చేయడం చాలా సంతోషంగా ఉంది అని, మా సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని వారు అన్నారు. ఎక్కడో పెద్ద పెద్ద వారు చేసేటటు వంటి కార్యక్రమంను మన ఊరిలో, మన మధ్య జరగడం చాలా ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. మహా చండీ యాగం నిర్వహించే కమిటీ వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి మదిలో దైవత్వాన్ని మెల్కోలపడం, సమస్థ ప్రాణకోటి సుఖ సంతోషాలతో ఉండాలని, ఈ పవిత్ర క్రతువు ద్వారా జనులందరికీ సకలరోగ నివారణ, మానసిక ప్రశాంతత, అకాల మృత్యు భయాలు తొలగింపుకు, ఈ లోక కళ్యాణ మహా చండీయాగం లో ప్రతి ఒక్కరూ భాగ స్వామ్యులు కావాలని, ప్రతి ఇంటికి ఈ కరపత్రం చేరాలని, ప్రతి ఒక్కరూ తమవంతు సేవలందించి చండీ పరమేశ్వరి అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో పరశురాం పరివార్ ముత్తవరపు రాజశేఖర్, శ్రీ గాయత్రి జ్యోతిష కేంద్రం దేవులపల్లి సాయికిరణ్ శర్మ, రాజు, బాలు, వరుణ్, గోవర్ధన్, ప్రమీల, అనిత, భవానీ, ఇందు, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్ నగర్ లో పిచ్చి పొదలు, దోమలు విలయం...

**పట్టించుకోని పారిశుధ్యం భయం లో భాస్కర్ నగర్ ప్రజలు...!**





**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు అక్టోబర్ 08 ( తొలివార్త ):** బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీ పరిధిలోనీ భాస్కర్ నగర్ కాలనీలో పిచ్చి గడ్డి, పొదలు విపరీతంగా పెరిగిపోయి స్థానిక ప్రజలను తీవ్ర భయాందోళనల కు గురిచేస్తున్నాయి. ఇటీవల సారపాక గ్రామపంచాయతీ వారి ఆధ్వర్యంలోనే ఈ పొదలు, గడ్డిని తొలగించేందుకు గడ్డి మందు కొట్టడం జరిగింది. అయితే పంచాయతీ సిబ్బంది గడ్డి మందు పిచికారి చేసినప్పటికీ, ఆ మందు అసలు ప్రభావం చూపకపోవడంతో గడ్డి మరియు పొదలు ఎండిపోకుండా అలాగే పచ్చగా పెరిగిపోతున్నాయి. ఎలాంటి ఫలితం లేకపోవడంతో సమస్య మునుపటి కంటే మరింత తీవ్రమైంది. ఈ గుబురు పొదల వల్ల రాత్రి వేళల్లో ప్రమాదకరమైన విష సర్పాలు, బయటకు వచ్చి నివాస గృహాల సమీపంలో, రహదారులపై సంచరిస్తున్నాయి. దీంతో చీకటి పడితే కాలనీ వాసులు రాకపోకలు సాగించాలంటేనే వణికి పోతున్నారు. దీనికితోడు ఈ పొదలచుట్టు దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో భాస్కర్ నగర్ కాలనీలో విష జ్వరాలు వ్యాపిస్తున్నాయి. అనేకమంది టైఫాడ్, మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాల భారినపడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సారపాక గ్రామపంచాయతీ వారు కేవలం గడ్డి మందు పొట్టి మామ అనిపించకుండా, వెంటనే స్పందించి జెసిబి లతో ఈ పొదలను పూర్తిగా తొలగించాలని భాస్కర్ నగర్ కాలనీ వాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు. ప్రమాదకరంగా మారిన ఈ ప్రాంతంలో పాగింగ్ చేయించడంతో పాటు బ్లీచింగ్ చెల్లి పారిశుధ్య చర్యలు వేగవంతంగా చేయాలని అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక




**తుర్కపల్లి అక్టోబర్ 08 ( తొలివార్త ):** రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు తుర్కపల్లి మండలం మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ అంబటి శోభారాణి తెలిపారు. ఈనెల 4 వ తేదీన ఉమ్మడి నల్లగొండ జిల్లా వాలీబాల్ సెలక్షన్ పోటీలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించినట్లు అందులో అండర్ 19 బాల బాలికలు పాల్గొన్నట్లు తెలిపారు. అండర్ 19 విభాగంలో మోడల్ స్కూల్ విద్యార్థులు ధరావత్ నితిన్, బండ లక్ష్మి ఎంపికైనట్టు తెలిపారు .విద్యార్థులు తెలంగాణ వాలీబాల్ టోర్నమెంట్ మహబూబ్నగర్ జిల్లాలోని కల్వకుర్తిలో ఈనెల 9 నుండి 11 వరకు జరిగే అండర్ 19 తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పల్లె రమేష్ రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్, కళాశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు

## టీబి రహిత గ్రామపంచాయతీగా ఎన్నికైన తిరుమలాపూర్



**తుర్కపల్లి, అక్టోబర్ 08 ( తొలివార్త ):** తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామపంచాయతీ టీ బి రహిత గ్రామపంచాయతీ గా అవార్డును అందుకున్నట్లు డిఎంహెచ్వో మనోహర్ తెలిపారు.. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంలో గ్రామ సర్పంచ్ దొరికిన రేణుక వెంకటేష్ కు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ జిల్లాలో టీ బి రహిత గ్రామపంచాయతీ అవార్డు రావడం సంతోషంగా ఉందని అన్నారు .ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగెళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, గ్రంథాలయ చైర్మన్ అవేద్ సిస్తి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు

## పంట నమోదు తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి



**తుర్కపల్లి, అక్టోబర్ 08 ( తొలివార్త ):** తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో డిసిఎస్ సర్వేలో భాగంగా పంట నమోదు తనిఖీ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిని శ్రీ ఉమా నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పంటలను పరిశీలించారు. నమోదు చేసిన వివరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు కావ్య, జెస్సి ,డిసిఎస్ వాలంటీర్ భాస్కర్ పాల్గొన్నారు

## మాతమ్మ గుడి నిర్మాణానికి విరాళం అందజేత



**తుర్కపల్లి అక్టోబర్ 08 ( తొలివార్త ):** తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్మించనున్న మాతమ్మ గుడి నిర్మాణానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న 5 లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సీత రాజు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మిరి శెట్టి నరసింహులు, గ్రామ శాఖ అధ్యక్షుడు కోడూరి కొమరయ్య, గ్రామస్తులు యాట పెంటయ్య, జాలిగాం నర్సింలు, ఎర్రోళ్ల గంగయ్య, పనిగట్ల రాజనర్సయ్య, సుంకరి బాలరాజు, చింత పండు చంద్రమౌళి, వార్డు సభ్యులు బొమ్మ అశోక్, ఎర్రోళ్ల అనిల్ కుమార్, జాలిగాం కనకరాజు, భూసాని వెంకటేష్, పనిగట్ల లక్ష్మణ్, దేవరకొండ వెంకటేష్ ,ఎస్సీ కాలనీ పాల్గొన్నారు

## రాహుల్ ప్రియాంక గాంధీ ఖమ్మం ఎంపీ లపై ఢిల్లీ పోలీసుల లాటి చార్జ్ ను తీవ్రంగా ఖండించిన

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు**

**నాయకులు గాదె కేశవరెడ్డి**





**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 08 ( తొలివార్త ):** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో రెండు రోజుల నుండి ఢిల్లీలో కొనసాగుతున్న నిరసనలు ప్రదర్శనలతో కేంద్ర ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, సర్, పేరుతో భారతదేశంలో ఉన్న ప్రజల ఓట్ల తొలగింపు పై ప్రతిపక్షాల ఎంపీలు నిరసనల రాస్తారోకోలు చేస్తున్న సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ లపై ఖమ్మం పార్లమెంట్ ఎంపీ రామసహాయం, రఘురాంరెడ్డి,అలాగే ప్రతిపక్ష పార్టీల నాయకుల పై, ఢిల్లీ పోలీసులు చేసిన లాటి చార్జ్ అక్రమ అరెస్టుల పై, కేంద్ర బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ అమిత్ షా కనుసనలలో జరుగుతున్న కుట్రలు తో ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ ప్రతిపక్ష పార్టీల ఎంపీల పై జరిగిన ఘటనపై తీవ్రంగా, ఖండిస్తున్నామని అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, వారు ఇరువురు అన్నారు, ఈ సందర్భంగా వారు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల తో మాట్లాడుతూ రాహుల్ గాంధీని పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ ఎంపీలు ఆందోళన చేస్తున్న సమయంలో బ్రిటీష్ కౌన్సిల్ సమీపంలో ఢిల్లీ పోలీసులు చేసిన లాఠీచార్జ్ లో రఘురాంరెడ్డికి లాఠీ దెబ్బలు తగిలిన నేపథ్యంలో ప్రజల చేత ఎన్నుకున్న నాయకులపై నరేంద్ర మోడీ అమిత్ షా లు, కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని వారి అరాచకాలను వారి పరిపాలన పై దేశ, రాష్ట్ర ప్రజలు, త్వరలో చమర గీతం పాడుతారని రమేష్ బాబు, కేశవరెడ్డి, వారు ఇరువురు నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై ఢిల్లీ పోలీసులు ప్రవర్తించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు తెలిపి హక్కు ప్రతి ఒక్కరికి ఉందని, ప్రతిపక్ష పార్టీల నాయకులపై చేస్తున్న ప్రజాప్రతినిధులపై పోలీసుల బలప్రయోగం ఆందోళన కలిగించే పరిణామమని, ప్రతిపక్ష నాయకులపై పోలీసు చర్యలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహిస్తూ నరేంద్ర మోడీ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, మరియు సంబంధిత శాఖ అధికారులు రాజీనామా చేయాలని, ఓరుగంటి రమేష్ బాబు గాదె కేశవరెడ్డి వారు కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా

**అనాథాశ్రమంలో గంగలి కృష్ణ ఆధ్వర్యంలో అన్నదానం**



**గుర్రంపోడు అక్టోబర్ 08 ( తొలివార్త ):** నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని గుర్రంపోడు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, చింతగూడెం సర్పంచ్ గంగలి కృష్ణ ఆధ్వర్యంలో అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగలి కృష్ణ అనాథాశ్రమంలోని చిన్నారులకు స్వయంగా భోజనం వడ్డించి అన్నదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే జై వీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ఎమ్మెల్యే భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. పుట్టినరోజు వేడుకలను ఆర్భాటాలకు దూరంగా ఉంచి సేవా కార్యక్రమంతో నిర్వహించడం ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందించామని గంగలి కృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటు చోరీకి పాల్పడుతున్న కేంద్రం సీఈసీ తీరును

## నిరసిస్తూ చౌటుప్పల్ లో కాంగ్రెస్ ధర్నా

**రాహుల్,ప్రియాంక అక్రమ అరెస్టులు,లాఠీ చార్జీలను ఖండించిన కాంగ్రెస్ శ్రేణులు**





**చౌటుప్పల్, అక్టోబర్ 08 ( తొలివార్త ):** ఓటు చోరీకి పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వం,కేంద్ర ఎన్నికల సంఘం(సీఈసీ) తీరును నిరసిస్తూ చౌటుప్పల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్ ,మున్సిపాలిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది.పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ మరియు ఇండియా కూటమి నేతలు కేంద్రంపై చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఈ ధర్నా చేపట్టినట్లు నేతలు తెలిపారు. రాహుల్,ప్రియాంకల అక్రమ అరెస్టులు,కార్యకర్తలపై లాఠీచార్జీలను తీవ్రంగా ఖండించారు.ఈ ధర్నాలో కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మస్తాన్ బాబు యాదవ్,వైస్ చైర్మన్ పర్నె శివారెడ్డి,జిల్లా కార్యదర్శి చింతల సాయిలు,మాజీ అధ్యక్షులు మున్సిపల్ సుర్వి నరసింహ గౌడ్,రిక్కల మహేందర్ రెడ్డి,కౌన్సిలర్లు పాక చిరంజీవి,బద్రి గాలయ్య, కో-అప్షన్ మెంబెర్ పస్తం గంగరాములు,మాజీ సర్పంచ్ బక్క శ్రీనాథ్,మీసాల నరసింహ,పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి,గడ్డం సత్తయ్య,బొబ్బిళ్ల రాజేందర్,దుబ్బాక ఆకాష్ రెడ్డి,బండమీది ఎల్లయ్య,కొరగోని లింగస్వామి,వీరమల్ల సత్తయ్య,బుడిగే బాలకృష్ణ,మాదాని గోపాల్,వర్కాల వెంకటేష్, వెంకట్ కుమార్,రవికాంత్ రెడ్డి,కరంటోత్ శంకర్ నాయక్,జక్కడి వెంకట్ రెడ్డి,చెక్క మల్లయ్య,మేకల దేవేందర్ రెడ్డి,లందగిరి యాదయ్య,బడుగు వెంకటేశం,పోలోజు శ్రీనివాస్ చారి,నరసింహ,మాదాని ఎల్లప్ప,ఎండి ఎజాస్ పాషా,పాశం కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి వినతిపత్రం అందజేసిన

**మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ లు**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 08 ( తొలివార్త ):** అశ్వాపురం మండల పరిధిలోని తుర్రంవారిగూడెం గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు చేపట్టాలని గ్రామాలలోని రోడ్డు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, తెలంగాణ ఎస్టి సంక్షేమ కమిటీ చైర్మన్ పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను, గురువారం, మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసిన అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మరియు సర్పంచ్ కుంజ జాన్ ఉప సర్పంచ్ ధరావత్ హర్ష నాయక్,లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజల సౌకర్యార్థం అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ అదేవిధంగా రైతులు తమ పంట పొలాలకు వెళ్లడానికి సరేనా రోడ్డు మార్గం లేక వారు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు,తురుమలగూడెం, కొమ్ముగూడెం, గ్రామాలలోని పంట పొలాలకు వెళ్లే మార్గాల్లో గ్రావెల్ రోడ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను ,సర్పంచ్ ఉప సర్పంచ్ లు, కోరారు. స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి తూము పెద్ద వీరరాఘవులు, సంజీవరెడ్డి మల్లెల మడుగు సీతారాంపురం గ్రామ పంచాయతీల సర్పంచులు మచ్చ నరసింహారావు సబ్క పిచ్చయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి విద్యా సంస్థలలో

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు





**చౌటుప్పల్, అక్టోబర్ 08 ( తొలివార్త ):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ గాయత్రి జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల ప్రాంగణంలో గురువారం బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా,కన్నులపండుగగా జరిగాయి. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, సాంప్రదాయ దుస్తులలో మెరిసిపోయిన విద్యార్థినులతో కళాశాల ప్రాంగణమంతా పండగ వాతావరణం సంతరించుకుంది.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల కరస్పాండంట్ బీమిడి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ.. “బతుకమ్మ పండుగ ప్రకృతిని,ఆడపడుచులను గౌరవించే గొప్ప పండుగ.చదువుతో పాటు మన సాంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుకుంటూ ముందడుగు వేయాలి.ఇలాంటి వేడుకలు విద్యార్థులలో ఐక్యతను,మన మూలాల పట్ల గౌరవాన్ని పెంచుతాయి”అని పేర్కొన్నారు.కళాశాల చైర్మన్ బండారు మయూర్ రెడ్డి మాట్లాడుతూ.. “తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలను మన గాయత్రి కళాశాలలో ఇంత వైభవంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని,విద్యార్థులు ఆధునిక విద్యను అభ్యసిస్తూనే,మన సంస్కృతీ సంప్రదాయాలకు బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలి” అని పిలుపునిచ్చారు.ఈ సంబరాలలో విద్యార్థినుల ఆటపాటలు,సాంప్రదాయ బతుకమ్మ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.సంస్కృతుల కలయికగా సాగిన దాండియా నృత్యాలు వేడుకల్లో సరికొత్త జోష్ను నింపాయి.ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ దయాకర్,డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ఆంజనేయులు,కళాశాల అధ్యాపక బృందం,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## గ్రామీణ ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**

**దేవలమ్మ నాగారం సర్పంచ్ సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్**



**చౌటుప్పల్, అక్టోబర్ 08 ( తొలివార్త ):** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు చట్టాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని దేవలమ్మ నాగారం సర్పంచ్ సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజలకు చట్టాలు,న్యాయపరమైన సలహాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు.సదస్సుకు ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ గంధం నాగరాజు హాజరై మాట్లాడుతూ..గ్రామ ప్రజలకు న్యాయపరమైన సలహాలతో పాటు బాల్యవివాహాలపై,బాల కార్మికుల నిర్మూలనపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.డ్రగ్స్ లాంటి మత్తుపదార్థాల వాడకంతో జరిగే అనర్థాలు,ప్రజల ప్రాథమిక హక్కులు,బాధ్యతలతో పాటు చట్టాలపై సెక్షన్లపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ చంద్రశేఖర్,ఉప సర్పంచ్ అనూప్ రెడ్డి,వార్డు సభ్యులు ఊదరి రమేష్,దోనూరి కిరణ్ రెడ్డి, ఫాతిమా,మహిళలు, యువకులు,వివిధ పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో రాచకొండ బతుకమ్మ 2026వేడుకలకు ఆహ్వానం

**రాచకొండ ఉత్సవ సమితి,ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్**






**చౌటుప్పల్, అక్టోబర్ 08 ( తొలివార్త ):** తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక అయిన మన బతుకమ్మ పండుగ వేడుకలకు అందరికీ ఘన స్వాగతం పలుకుతూ రాచకొండ దసరా ఉత్సవాలు-2026 సందర్భంగా రాచకొండ ఉత్సవ సమితి మరియు ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మన చౌటుప్పల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఈనెల 13వ తేదీన బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరగనున్నాయి.ఈ మహోత్సవానికి ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డా.ఇరగదిండ్ల భాస్కర్ ముఖ్య అతిథిగా విచ్చేయుచున్నారు.ఈ సంబరాల్లో పాల్గొనే మహిళలకు మరియు చిన్నార్లకు ప్రత్యేక ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందించబడును.

**బహుమతుల వివరాలు**

**మొదటి బహుమతి: రూ.20,000/-**

**రెండవ బహుమతి: రూ.15,000/-**

**మూడవ బహుమతి: రూ.10,000/-**

కావున చౌటుప్పల్ మండలంలోని అన్ని గ్రామాల మహిళలు,యువతులు మరియు చిన్నారులు అందరూ రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి,సాంప్రదాయ దుస్తులలో విచ్చేసి ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా రాచకొండ ఉత్సవ సమితి మరియు ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్ సాధారంగా ఆహ్వానించారు.

## గుర్రంపోడులో ‘మూడో కన్ను’ నిఘా

**సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎన్నారై నాగులవంచ నరసింహారావు**



**గుర్రంపోడు అక్టోబర్ 08 ( తొలివార్త ):** గుర్రంపోడు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అధునాతన సీసీ కెమెరాలను ఎన్నారై నాగులవంచ నరసింహారావు గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు.ఈ సందర్భంగా నాగులవంచ నరసింహారావు మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణలో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. సీసీ కెమెరాల నిఘా వల్ల అసాంఘిక కార్యకలాపాలు, దొంగతనాలను అరికట్టడంతో పాటు ప్రజల్లో భద్రతా భావం పెరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు, వ్యాపారులు ప్రశాంత వాతావరణంలో జీవించేందుకు ఈ ‘మూడో కన్ను’ నిఘా ఉపయోగపడుతుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో భద్రతా చర్యలకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.బీఆర్ఎస్ పార్టీ గుర్రంపోడు మండల మాజీ అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు మాట్లాడుతూ మండల అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ సర్పంచులు, పార్టీ నాయకులు, ఉద్యమకారులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రినిటీ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**చౌటుప్పల్, అక్టోబర్ 08 ( తొలివార్త ):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలో ట్రినిటీ హై స్కూల్ కిడ్స్ జోన్లో చిన్నపిల్లలతో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు చిన్నపిల్లలతో బతుకమ్మ ఆట ఆడించారు.అలాగే ట్రినిటీ హై స్కూల్ ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డా.ఉజ్జిని మంజుల మాట్లాడుతూ.. బతుకమ్మ అంటే కేవలం పూల పండుగ మాత్రమే కాదు.అది మన బతుకును ఇచ్చే ప్రకృతిని,చెరువులను,మట్టిని ఆరాధించే ఒక గొప్ప సంస్కృతి. తంగేడు, గునుగు,బంతి,చామంతి వంటి తీరొక్క పూలతో గౌరమ్మను కొలుస్తూ,తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుక మన గ్రామీణ జీవన సౌందర్యాన్ని ప్రపంచానికి చాటి చెబుతుంది.మన కాకతీయ రాజుల కాలం నుండి,మన జీవనాధారమైన చెరువులను కాపాడుకుంటూ,వాటికి కృతజ్ఞతగా పూలతో బతుకమ్మను చేసి నీటిలో నిమజ్జనం చేసే గొప్ప సంప్రదాయం ఇది. “బతుకు అమ్మ”అంటే మన బతుకును బతికించే అమ్మగా గౌరమ్మను పూజిస్తాం.ఈ పండుగ మనలో ఐక్యతను,ఆనందాన్ని,తోబుట్టువుల అనుబంధాన్ని మరింత పెంచుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినిలు మరియు ఉపాధ్యాయునులు లోవ కుమారి,పూజా రెడ్డి,కరుణ,బి.స్వరూప భార్గవి,మౌనిక,అరుణ, ఏ.స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# శ్లోక గ్లోబల్ స్కూల్ పై మళ్లీ అదే 'నోటీసుల' డ్రామానా..?

- కాలయాపనకే పరిమితమా..!
- గతంలోనూ నోటీసుల పేరుతో హడావుడి
- ఈసారైనా కఠిన చర్యలు ఉంటాయా..!
- విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న శ్లోక గ్లోబల్ స్కూల్









**ఉప్పల్ 08 అక్టోబర్ (తొలివార్త ) :** ఉప్పల్ భగాయత్‌లోని 'శ్లోక స్కూల్' అనుమతులు లేకుండా 10వ తరగతి వరకు సీబీఎస్ఈ పేరుతో అక్రమ తరగతులు నిర్వహిస్తూ, లక్షలాది రూపాయల ఫీజుల దందా సాగిస్తోందంటూ ప్రచురించిన కథనం తీవ్ర కలకలం రేపింది. ఈ కథనానికి ఉప్పల్ మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) రామారావు స్పందించారు. శ్లోక స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విషయంపై విచారణ జరిపి, యాజమాన్యానికి తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని ఆయన వెల్లడించారు.అయితే, ఎంఈఓ రామారావు ప్రకటించిన ఈ 'నోటీసుల' స్పందనపై విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. శ్లోక స్కూల్ అక్రమాలపై గతంలో ఫిర్యాదులు వెల్లువెత్తినప్పుడు కూడా విద్యాశాఖ అధికారులు ఇలాగే "నోటీసులు ఇస్తాం.. చర్యలు తీసుకుంటాం" అని ప్రకటనలు ఇచ్చి చేతులు దులుపుకున్నారనే విమర్శలు ఉన్నాయి. నోటీసుల పేరుతో కాలయాపన చేయడం, ఆ తర్వాత క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు తీసుకోకుండా వ్యవహారాన్ని సర్దుమొదట చేయడం విద్యాశాఖ అధికారులకు అలవాటుగా మారిందని బాధితులు మండిపడుతున్నారు.కేవలం 7వ తరగతి వరకు మాత్రమే స్టేట్ సిలబస్ అనుమతి ఉన్న పాఠశాలలో.. 10వ తరగతి వరకు అడ్డగోలుగా క్లాసులు నడుపుతుంటే అధికారులు కళ్లు అప్పగించి చూడటం వెనుక అసలు రహస్యమేమిటో తేలాల్సి ఉంది. బోర్డు అనుమతులు లేకుండా సీబీఎస్ఈ పేరుతో వేలాది రూపాయలు గుంజుతూ తల్లిదండ్రులను మోసం చేసిన స్కూల్ యాజమాన్యంపై కేవలం 'నోటీసుల నోటిమాట' తో సరిపెడతారా? లేక క్రిమినల్ కేసులు నమోదు చేసి పాఠశాలను సీజ్ చేస్తారా అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.ఒకవైపు వందలాది మంది విద్యార్థుల విద్యాభవిష్యత్తు, పదో తరగతి సర్టిఫికెట్ల చెల్లుబాటు ముప్పులో పడుతుంటే, అధికారులు ఇప్పటికైనా కాగితపు నోటీసుల డ్రామాలు పక్కనపెట్టాలి. ఈ కథనం ద్వారా వెలుగులోకి వచ్చిన ఈ విద్యా వ్యాపారంపై విద్యాశాఖ ఉన్నతాధికారులు నేరుగా జోక్యం చేసుకోవాలి. శ్లోక స్కూల్‌పై కఠిన చర్యలు తీసుకుని, అక్రమాలకు కొమ్ముకాస్తున్న అధికారుల పాత్రపై కూడా సమగ్ర విచారణ జరిపించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఎల్ఐజీ ఇళ్ల లబ్ధిదారులకు షాకింగ్ న్యూస్!

'మీ దరఖాస్తును తిరస్కరించాం' అంటూ మెసేజ్‌లు

ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన పలువురు లబ్ధిదారులకు ప్రొవిజినల్ అలాట్‌మెంట్ పత్రం రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. లక్కీడ్రాలో ఎంపికైన పలువురికి మీ దరఖాస్తు రిజెక్ట్ చేస్తున్నారని మెసేజ్‌లు రావడంతో లబోదిబోమంటున్నారు.



హైదరాబాద్ క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్) పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ కోసం లక్కీడ్రాలో ఎంపికైన లబ్ధిదారుల్లో పలువురికి ప్రొవిజనల్ ఎలాట్‌మెంట్ డాక్యుమెంట్ రాకపోవడంతో లబోదిబోమంటున్నారు. ఈ నెల 9వ తేదీ లోపు రూ.లక్ష నగదు చెల్లించాల్సి ఉండగా చాలామందికి బుధవారం "మీ అప్లికేషన్‌ను తిరస్కరించాం" అంటూ సెల్‌ఫోన్లకు మెసేజ్ వచ్చింది. దీంతో వారంతా ఆందోళన చెందుతున్నారు. కొంతమంది నాంపల్లిలోని హౌసింగ్‌బోర్డు ఆఫీసుకు వచ్చి తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.హైదరాబాద్ క్యూర్ పరిధిలో పేదలకు ఇందిరమ్మ టవర్స్ ద్వారా ఫ్లాట్లను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం 16 నియోజకవర్గాల పరిధిలో లక్కీడ్రా తీసి 7,680 మందిని అధికారులు ఎంపిక చేశారు. లబ్ధిదారులు దశలవారీగా రూ.6 లక్షలను హౌసింగ్ బోర్డుకు చెల్లించాల్సి ఉంటుంది. మొదటిదశలో రూ.లక్ష ధరావతు చెల్లించాలి. కాగా లక్కీడ్రాలో ఎంపికైన వారి ఇళ్లకు అధికారులు వెళ్లి క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. ఇందులో వివిధ కారణాలను చూపుతూ పలువురికి దరఖాస్తును తిరస్కరిస్తున్నామంటూ సమాచారమందించారు. లక్కీడ్రా ద్వారా ఎంపికైన వారిలో 5,501 మందికి మాత్రమే ప్రొవిజనల్ ఎలాట్‌మెంట్ పత్రాలను జారీచేశారు. మిగిలిన వారికి తిరస్కరించినట్లుగా సమాచారం.'నేను రాజేంద్రనగర్‌లోని బండ్లగూడ జాగీర్‌లో రెంట్‌కు ఉండేవాడిని. ఇటీవల ఆ ఇంటిని ఖాళీ చేయాల్సి వచ్చింది. కొంచెం దూరంలోనే మరో ఇంటిని రెంట్‌కు తీసుకున్నాం. గతంలో ఇచ్చిన అడ్రస్‌లో ఇప్పుడు మీరు నివాసం లేరని దరఖాస్తును తిరస్కరిస్తున్నామని సమాచారం వచ్చింది' అని ఓ లబ్ధిదారుడు వాపోయారు. ఇలా చాలామంది హౌసింగ్‌బోర్డు కార్యాలయానికి వచ్చి తమ గోడును వెల్లబోసుకున్నారు.ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారుల ఎంపిక కోసం నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకున్నామని హౌసింగ్‌బోర్డు వైస్ ఛైర్మన్ గౌతమ్ వెల్లడించారు. చాలాచోట్ల ఒక నియోజకవర్గంలో ఉండి మరో నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకోవడం వల్ల సమస్య మరింత తీవ్రమైందని తెలిపారు. ఇలాంటివి రిజెక్ట్ అవుతున్నాయి. ఇలాంటి వారికి వెబ్‌సైట్‌లో 'నియోజకవర్గ మార్పు' అనేటువంటి ప్రత్యేక ఆప్షన్ ఇచ్చామని వెల్లడించారు. దీనిద్వారా మళ్లీ దరఖాస్తు చేసుకున్నట్లయితే త్వరలో కేటాయించే ఇళ్లకు నిర్వహించే లక్కీడ్రాలో పాల్గొనేందుకు అవకాశం ఉంటుందని హౌసింగ్‌బోర్డు వీపీ గౌతమ్ తెలిపారు.

## ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ.. పోలవరం, జలధారపై కీలక చర్చ

ఢిల్లీ పర్యటనలో బిజీగా గడుపుతున్న చంద్రబాబు

కీలక ప్రాజెక్టుల పురోగతిని సీఆర్ పాటిల్‌కు వివరించిన చంద్రబాబు

అమరజీవి జలధారకు నిధులు ఇవ్వాలని విన్నపం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కాసేపటి క్రితం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని కీలక జల ప్రాజెక్టుల పురోగతిని, నిధుల అవసరాన్ని ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. ముఖ్యంగా పోలవరం, జల్ జీవన్ మిషన్‌కు సంబంధించిన అంశాలపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించారు.రాష్ట్రంలో రూ.30,000 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన 'జల్ జీవన్ మిషన్ – అమరజీవి జలధార' పథకం వివరాలను చంద్రబాబు కేంద్ర మంత్రికి తెలిపారు. రాష్ట్రంలోని 95 లక్షల గ్రామీణ కుటుంబాలకు గాను ఇప్పటికే 62 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని, ఈ కొత్త పథకం ద్వారా మరో 27 లక్షల కుటుంబాలకు నీటి కనెక్షన్లు అందించడమే లక్ష్యమని వివరించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు నిధులను సకాలంలో విడుదల చేయాలని కోరారు.అనంతరం పోలవరం ప్రాజెక్టు పురోగతిపై కూడా ఇరువురు నేతలు సమీక్షించారు. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేయాలనే లక్ష్యంతో పనులు వేగంగా సాగుతున్నాయని చంద్రబాబు తెలిపారు. ప్రాజెక్టుకు నిధుల కొరత లేకుండా కేంద్రం పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు, దక్షిణాది రాష్ట్రాల్లోని ఐదు నదుల అనుసంధానం అంశంపై కూడా చర్చించినట్లు సమాచారం. రెండు రోజుల పర్యటన నిమిత్తం చంద్రబాబు ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు.

## టీడీపీ యాత్రపై ప్రధాని ప్రశంసలు.. కృతజ్ఞతలు తెలిపిన నారా లోకేశ్



తెలుగుదేశం పార్టీ నిర్వహించిన 'సేవా సంకల్ప యాత్ర'ను ప్రశంసించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆంధ్రప్రదేశ్ మంత్రి, టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. ప్రధాని అందించిన ప్రోత్సాహకర వ్యాఖ్యలు తమ పార్టీ కార్యకర్తల్లో నూతనోత్తేజాన్ని నింపాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా లోకేశ్ తన పోస్టులో.. "ధన్యవాదాలు నరేంద్ర మోదీ గారూ. గత 25 ఏళ్లుగా మీరు అందిస్తున్న నిరంతర సేవలు, సుపరిపాలనకు నివాళిగా ఈ యాత్రను ఒక చిన్న కానుకగా భావిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా, గోదావరి నదుల పవిత్ర జలాలను కాశీ క్షేత్రానికి తీసుకెళ్లడం మాకు దక్కిన అరుదైన గౌరవం. ఇది మన ప్రజలు, సంప్రదాయాలు, దేశాన్ని ఏకం చేసే బంధాలను చాటిచెబుతోంది. ఈ యాత్రలో పాలుపంచుకున్న ప్రతి కార్యకర్తకు మీ మాటలు ఎంతో స్ఫూర్తినిచ్చాయి" అని వివరించారు.గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ప్రభుత్వ అధినేత బాధ్యతల్లో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని టీడీపీ ఈ 'సేవా సంకల్ప యాత్ర'ను నిర్వహించింది. ఇందులో భాగంగా టీడీపీ శ్రేణులు తిరుపతి నుంచి కాశీ వరకు సుమారు 2,000 కిలోమీటర్ల మేర బైక్ యాత్రను చేపట్టాయి. ఏపీలోని కృష్ణా, గోదావరి నదుల పవిత్ర జలాలను సేకరించి, కాశీ విశ్వనాథునికి జలాభిషేకం నిర్వహించడం ఈ యాత్ర ప్రధాన ఉద్దేశం.అంతకుముందు ఈ యాత్రపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. ఏపీ నుంచి నదీ జలాలను సేకరించి తీసుకురావడం తనను ఎంతో కదిలించిందని పేర్కొన్నారు. ఈ బృహత్ కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేసిన టీడీపీ నేతలను, కార్యకర్తలను ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు.

# బిగ్ బాస్కెట్ రైడర్ల పేఅవుట్ పెంచాలి

ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి





**ఎల్.బి.నగర్ 08 అక్టోబర్ (తొలివార్త ) :** గడ్డిఆన్నారం డివిజన్ పరిధిలోని గడ్డిఅన్నారం చౌరస్తా వద్ద బిగ్ బాస్కెట్ రైడర్లు చేస్తున్న ఆందోళన కార్యక్రమంలో సుధీర్ రెడ్డి గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిగ్ బాస్కెట్ రైడర్లు పలు సమస్యలు సుధీర్ రెడ్డి గారికి దృష్టికి తీసుకువచ్చారు.ముఖ్యంగా బిగ్‌బాస్కెట్ రైడర్ల పేఅవుట్‌ను పాత విధానంలో కొనసాగించాలని,బిగ్‌బాస్కెట్‌లో పనిచేస్తున్న డెలివరీ రైడర్లు ప్రతిరోజూ సుమారు 14 నుంచి 16 గంటల వరకు కష్టపడి పనిచేస్తున్నప్పటికీ,వారి శ్రమకు తగిన పారితోషికం అందడం లేదని రైడర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఒక్కో ఆర్డర్‌కు రూ.25 వరకు పేఅవుట్ చెల్లించేవారని, ప్రస్తుతం దానిని రూ.15కు తగ్గించారని వారు తెలిపారు.పేఅవుట్‌ను తిరిగి పెంచాలని రైడర్లు కోరినప్పటికీ, వారి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోకుండా సుమారు 50 మంది రైడర్ల ఐడీలను బ్లాక్ చేసినట్లు వారు పేర్కొన్నారు.డెలివరీ రైడర్లు ప్రతిరోజూ ఎండ, వర్షం, ట్రాఫిక్‌ను ఎదుర్కొంటూ గంటల తరబడి పనిచేస్తున్న నేపథ్యంలో వారి జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని పేఅవుట్‌ను తగ్గించకుండా గతంలో అమలు చేసిన విధంగానే ఒక్కో ఆర్డర్‌కు కనీస బేస్ పేఅవుట్‌ను రూ.25గా కొనసాగించాలని కోరారు.అలాగే బ్లాక్ చేసిన రైడర్ల ఐడీలను వెంటనే పునరుద్ధరించి వారి సమస్యలను సంస్థ యాజమాన్యం సానుకూలంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం సుధీర్ రెడ్డి గారు అట్టి స్టోర్ ఇంచార్జి పాషా గారిని పిలిపించి రైడర్ల సమస్యలు పరిష్కారం చేయాలనీ తెలిపారు.ఇంచార్జి మాట్లాడుతూ ఇట్టి సమస్యలను పైస్థాయి వారి దృష్టికి తీసుకొనివెళ్తామని అన్నారు. అనంతరం సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ రైడర్ల సమస్యలు పై స్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,డివిజన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్,చంద్రశేఖర్ రెడ్డి,గండి సన్నీ యాదవ్,రమణారెడ్డి,శివరాం తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ అభిమానులపై సీపీ సజ్జనార్ ఆగ్రహం.. కారణమిదే!

జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల తీరుపై పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తన ఫొటోను మార్ఫింగ్ చేసి, ఒక ఫేక్ చిత్రాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ విషయాన్ని నేరుగా నటుడు జూనియర్ ఎన్టీఆర్ దృష్టికి తీసుకెళ్తూ ఆయన అధికారిక 'ఎక్స్' ఖాతాను ట్యాగ్ చేయడం గమనార్హం.ఇటీవల 'చుట్టమల్లే' పాట వివాదానికి సంబంధించి ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు 'సౌత్ డిజిటల్ మీడియా' అనే ఎక్స్ ఖాతాలో ఒక పోస్ట్ ప్రత్యక్షమైంది. దీనికి జత చేసిన ఫొటోలో, ఒక వ్యక్తికి ముసుగు వేసి ఉండగా, ఆయన పక్కన పోలీసులు, కొందరు ఎన్టీఆర్ అభిమానులు ఉన్నట్లు కనిపించింది. ఈ ఫొటోలో కమిషనర్ సజ్జనార్ చిత్రం కూడా ఉంది. ఇది కొద్దిసేపట్లోనే వైరల్ కావడంతో సజ్జనార్ స్పందించారు.వైరల్ అవుతున్న ఆ ఫొటో నిజమైనది కాదని, అది పూర్తిగా ఏఐతో సృష్టించిన డీప్‌ఫేక్ చిత్రమని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి ఫేక్ కంటెంట్‌ను చూసి మోసపోవద్దని, వాస్తవాలను నిర్ధారించుకోకుండా ఫార్వర్డ్ చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్‌లో కనిపించే ప్రతీదాన్ని గుడ్డిగా నమ్మవద్దని సూచించారు.ఈ ఫేక్ ఫొటోను కొందరు ఎన్టీఆర్ అభిమానులే ప్రచారంలోకి తెచ్చినట్లు గుర్తించిన సజ్జనార్.. "మీ అభిమానుల్లో కొందరు నా ఫొటోను ఈ విధంగా దుర్వినియోగం చేస్తున్న అంశాన్ని దయచేసి గమనించండి" అంటూ జూనియర్ ఎన్టీఆర్‌ను ట్యాగ్ చేస్తూ కోరారు. సైబర్ నేరాలు, డీప్‌ఫేక్‌లపై నిరంతరం ప్రజలను అప్రమత్తం చేసే సజ్జనార్ స్వయంగా ఇలాంటి ఫేక్ ప్రచారానికి గురికావడం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. ఏఐని ఆయుధంగా వాడుతూ తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



# గుడ్ న్యూస్ చెప్పిన బజాజ్ ఫైనాన్స్.. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు పెంపు..!

దేశంలోని అతిపెద్ద నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలలో ఒకటైన బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచింది. 12 నుంచి 60 నెలల కాలపరిమితి గల తన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను 15 నుంచి 40 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. సవరించిన రేట్లు బుధవారం నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించింది. పెంచిన వడ్డీ రేట్లు కొత్త డిపాజిట్లు, పునరుద్ధరణలు రెండింటికీ వర్తిస్తాయని పేర్కొంది. ఈ చీదీఖీజ దీర్ఘకాలిక డిపాజిట్లపై అత్యధిక రేటు పెంచింది. ఇందులో భాగంగా 31 నుంచి 60 నెలల కాలపరిమితి గల డిపాజిట్లపై సాధారణ డిపాజిటర్లకు 35 బేసిస్ పాయింట్లు, సీనియర్ సిటిజన్లకు 40 బేసిస్ పాయింట్లు రేట్లు పెంచినట్లు వెల్లడించింది. సవరించిన రేట్ల ప్రకారం సాధారణ డిపాజిటర్లు ఏడాదికి 7.75% వరకు, అలాగే సీనియర్ సిటిజన్లు ఏడాదికి 8.15% వరకు వడ్డీని పొందవచ్చు. డిపాజిట్లను పునరుద్ధరించుకునే వారికి అదనంగా ఏడాదికి 0.10% ప్రయోజనం లభిస్తుంది.సమతుల్య పొదుపు పోర్ట్‌ఫోలియోలో ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఒక ముఖ్యమైన భాగంగా కొనసాగుతుందని బజాజ్ ఫైనాన్స్‌లో సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సచిన్ సిక్కా అన్నారు. ప్రత్యేకించి ఊహించదగిన రాబడులను ఆశించే సీనియర్ సిటిజన్లకు ఇవి చాలా అవసరమన్నారు. తాము తమ రేటు పెంపును దీర్ఘకాలిక కాలపరిమితి గల డిపాజిట్లకే ఎక్కువగా పరిమితం చేశామన్నారు. తద్వారా డిపాజిటర్లు నిమిషాల్లో ఆన్‌లైన్‌లో తెరవగల ూూూ-రేటెడ్ డిపాజిట్‌పై ఐదేళ్ల వరకు అధిక రాబడులను పొందవచ్చన పేర్కొన్నారు. ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్లు, సాధారణ ఫిక్స్‌డ్ డిపాజిట్లకు మధ్య తేడా ఏంటి..! క్రమం తప్పకుండా డిపాజిట్ చేసేవారు ఇప్పుడు 31 నుంచి 60 నెలల కాలపరిమితి గల క్యుములేటివ్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సంవత్సరానికి 7.75% వరకు వడ్డీని పొందవచ్చు. ఇది గతంలో ఉన్న సంవత్సరానికి 7.40% రేటు కంటే ఎక్కువ. తక్కువ కాలపరిమితి గల డిపాజిట్ల విషయానికొస్తే 12 నుంచి 17 నెలల కాలపరిమితికి వడ్డీ రేటును సంవత్సరానికి 6.60% నుంచి 6.80%కి పెంచారు. 18 నుంచి 30 నెలల కాలపరిమితి గల డిపాజిట్లకు వడ్డీ రేటు సంవత్సరానికి 6.85% నుంచి 7.00%కి




పెరిగింది. బజాజ్ ఫైనాన్స్ సీనియర్ సిటిజన్లకు అందించే అదనపు వడ్డీ రేటును కూడా పెంచింది. సీనియర్ సిటిజన్లు ఇప్పుడు అన్ని కాలపరిమితులలో వర్తించే సాధారణ డిపాజిటర్ రేటుపై సంవత్సరానికి అదనంగా 0.40 శాతం పొందనున్నారు. సవరించిన రేట్ల ప్రకారం 31 నుంచి 60 నెలల కాలపరిమితి గల కొత్త క్యుములేటివ్ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లు సంవత్సరానికి 8.15 శాతం వరకు సంపాదించవచ్చు. ఇది గత వార్షిక రేటు అయిన 7.75%తో పోల్చితే ఎక్కువ. 12 నుంచి 17 నెలల కాలపరిమితి గల డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లు ఇప్పుడు సంవత్సరానికి 7.20% సంపాదిస్తారుయ కాగా 18 నుంచి 30 నెలల కాలపరిమితి గల డిపాజిట్లపై సంవత్సరానికి 7.40 శాతం వడ్డీ లభిస్తుంది. బజాజ్ ఫైనాన్స్‌లో మెచ్యూర్ అయిన ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను పునరుద్ధరించుకునే డిపాజిటర్లు, వర్తించే రేటుపై అదనంగా సంవత్సరానికి 0.10 శాతం పొందనున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# చీఫ్ సెలక్టర్‌గా ముగిసిన అగార్కర్ శకం.. ఘనంగా వీడ్కోలు పలికిన బీసీసీఐ



భారత పురుషుల క్రికెట్ జట్టు సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా అజిత్ అగార్కర్ పదవీకాలం ముగిసింది. మంగళవారంతో ఆయన బాధ్యతలు అధికారికంగా పూర్తి కావడంతో, భారత క్రికెట్‌కు ఆయన అందించిన సేవలను కొనియాడుతూ భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) బుధవారం ధన్యవాదాలు తెలిపింది.అగార్కర్ ఛైర్మన్‌గా ఉన్న కాలంలో భారత జట్టు అద్భుత విజయాలు సాధించిందని బీసీసీఐ తన సోషల్ మీడియా ఖాతా 'ఎక్స్'లో పేర్కొంది. "భారత క్రికెట్‌లో అద్భుతమైన క్షణాలతో నిండిన పదవీకాలం ఇది. మూడు ఐసీసీ ట్రోఫీలు (2024, 2026 టీ20 ప్రపంచకప్‌లు, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ), రెండు ఆసియా కప్ టైటిళ్లు, వరుసగా రెండు ఏషియన్ గేమ్స్ స్వర్ణాలు, 2023 వన్డే ప్రపంచకప్‌లో ఫైనల్‌కు చేరడం వంటివి చిరస్మరణీయమైనవి. ఛైర్మన్‌గా మీ నిబద్ధతకు, సహకారానికి ధన్యవాదాలు. మీ భవిష్యత్ ప్రయాణానికి శుభాకాంక్షలు" అని బీసీసీఐ ప్రశంసించింది. వెస్టిండీస్ పర్యటనకు జట్లను ఎంపిక చేయడమే అగార్కర్ చివరి బాధ్యతగా నిలిచింది.ప్రస్తుతం మాజీ స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా తాత్కాలిక ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం, సెలక్షన్ కమిటీలో అత్యధిక టెస్టులు ఆడిన సభ్యుడే ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. 24 టెస్టులు ఆడిన అనుభవం ఉన్న ఓజా, ఈ హోదాలో న్యూజిలాండ్‌తో జరిగే టీ20 సిరీస్‌కు జట్టును ఎంపిక చేశారు. ప్రస్తుత కమిటీలో శివ్ సుందర్ దాస్, అజయ్ రాత్రా, ఆర్పీ సింగ్ సభ్యులుగా కొనసాగుతున్నారు.అగార్కర్ స్థానంలో పశ్చిమ జోన్ నుంచి కొత్త సెలక్టర్ నియామకం కోసం బీసీసీఐ దరఖాస్తులను ఆహ్వానించింది. కనీసం 7 టెస్టులు లేదా 30 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లు ఆడిన వారు ఈ పదవికి అర్హులు. దరఖాస్తుల స్వీకరణకు అక్టోబర్ 14ను చివరి తేదీగా నిర్ణయించారు.

# ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పిన ఆర్టీసీ.. ఆ బస్సులో 40 శాతం ఛార్జీలు తగ్గింపు..!

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. పలు బస్సుల్లో ఛార్జీలు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. శంషాబాద్ ఎయిర్ పోర్టుకి రాకపోకలు సాగించే టీజీఎస్ఆర్టీసీ పుష్పక్ ఏసీ బస్సుల ఛార్జీలను ఆర్టీసీ 40 శాతం వరకు తగ్గించినట్లు వెల్లడించింది. ఈ ఛార్జీలు బుధవారం నుంచే అమల్లోకి రానున్నాయని ప్రకటించింది. మియాపూర్ ఎక్స్‌రోడ్ నుంచి ఎయిర్ పోర్ట్‌కు గతంలో రూ.350గా ఉండగా, ఇప్పుడు రూ.250 చేసింది. అలాగే, జేఎన్‌టీయూ నుంచి రూ.350 ఉంటే రూ.200, శిల్పారామం నుంచి రూ.300 ఉంటే రూ.200, గచ్చిబౌలి నుంచి రూ.300 ఉంటే రూ.150కి తగ్గించారు. లింగంపల్లి నుంచి ఎయిర్‌పోర్ట్‌కు ఇదివరకు రూ.300 ఉండగా రూ.200కు, ఆల్విన్ ఎక్స్‌రోడ్ నుంచి రూ.350 ఉంటే రూ.200కు, కొండాపూర్ నుంచి రూ.300 ఉంటే రూ.200కు, కొత్తగూడ నుంచి రూ.300 ఉంటే రూ.150కి తగ్గించారు. గచ్చిబౌలి నుంచి రూ.300 ఉండగా, రూ.150 చేశారు. మందమల్లమ్మ నుంచి జేబీఎస్, జేబీఎస్ నుంచి మెహిదీపట్నం, జేబీఎస్ నుంచి ఆరాంఘర్‌వరకు చార్జీని .100గా నిర్ణయించారు. అంతేకాకుండా మరో కీలక ప్రకటన చేసింది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులు బస్ డిపోలకు వెళ్లే శ్రమ లేకుండా నేరుగా కాలనీలు, టౌన్‌షిప్‌లు, గేటెడ్ కమ్యూనిటీల నుంచే ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయం తీసుకుంది. కనీసం 30 మంది ప్రయాణికులు ఉంటే చాలు, వారి ప్రాంతం నుంచే ప్రత్యేక బస్సును ఏర్పాటు చేయనున్నట్లు టీజీఎస్ఆర్టీసీ వెల్లడించింది. ఈ ప్రత్యేక వెసులుబాటును హాస్టళ్లు, కళాశాలల్లో ఉంటున్న విద్యార్థులకు కూడా వర్తింపజేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్, విజయవాడలో స్థిరంగా కొనసాగుతున్న బంగారం ధరలు.. సొంతూళ్లకు వెళ్లే విద్యార్థులు, కాలనీల వాసులు తమ ప్రాంతానికి సంబంధించిన టీజీఎస్ఆర్టీసీ అధికారులను సంప్రదించి ఈ ప్రత్యేక సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీనికోసం గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని వివిధ డివిజన్ల అధికారుల ఫోన్ నంబర్లను ఆర్టీసి అందుబాటులో ఉంచింది. బతుకమ్మ, దసరాకు సంబంధించి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు




ఆర్టీసి ప్రకటించింది. అయితే ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలు ఎక్కువగా వసూలు చేసే అవకాశం ఉంది. దాదాపు 50 శాతం అధికంగా ఛార్జీలు ఉండే అవకాశం ఉంది. ప్రయాణికులు ఎక్కువగా ఉన్నప్పుడు ప్రత్యే బస్సులు నడిపితే.. వన్ వేలో మాత్రమే ట్రాఫిక్ ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అందుకే డీజిల్ డబ్బులు కోసం ఛార్జీలు పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఉదాహరణకు జేబీఎస్ నుంచి కరీంనగర్ వైపు వెళ్లేవారు ఎక్కువగా ఉంటారు. ఇక్కడ నుంచి ప్రత్యేక బస్సులు నడిపితే.. ఇక్కడ నుంచి వెళ్లేవారు అధికంగా ఉంటారు. అయితే బస్సు తిరుగు ప్రయాణంలో సరిగా ప్రయాణికులు రారు. దీంతో ఆర్టీసీకి నష్టం వచ్చే అవకాశం ఉంది. అందుకే 50 శాతం అధికంగా ఛార్జీలు వసూలు చేసే అవకాశం ఉంది. అయితే ప్రత్యేక బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కొనసాగుతుందని అధికారులు చెబుతున్నారు. పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ ల్లో మాత్రమే ఉచితంగా ప్రయాణించవచ్చు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# స్మృతి మంధానకు కెప్టెన్సీ.. హర్మన్‌ప్రీత్ స్పందన ఇదే!



భారత మహిళల క్రికెట్ జట్టు సురక్షితమైన చేతుల్లోనే ఉందని, కొత్త కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన స్మృతి మంధాన జట్టును విజయపథంలో ముందుకు నడిపిస్తుందన్న పూర్తి విశ్వాసం తనకు ఉందని మాజీ సారథి హర్మన్‌ప్రీత్ కౌర్ పేర్కొంది. దశాబ్దానికి పైగా జట్టును నడిపించిన తాను ఇప్పుడు కెప్టెన్సీ నుంచి తప్పుకుంటున్నానని, స్మృతికి తన సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె స్పష్టం చేసింది. సుదీర్ఘకాలంగా స్మృతితో తనకు ఉన్న అనుబంధం, అవగాహన జట్టుకు మరింత మేలు చేస్తుందని హర్మన్‌ప్రీత్ అభిప్రాయపడింది.అన్ని ఫార్మాట్ల కెప్టెన్సీ నుంచి తప్పుకుంటున్నట్లు హర్మన్‌ప్రీత్ ప్రకటించిన విషయం తెలిసిందే. 2012లో తొలిసారి పగ్గాలు చేపట్టిన ఆమె, తన నాయకత్వంలో జట్టుకు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించింది. ఇటీవల జరిగిన ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం గెలిచిన తర్వాత ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఈ నిర్ణయం వెనుక ఏదో ఒక టోర్నమెంట్ ఫలితం కారణం కాదని, చాలాకాలంగా ఆలోచించి తీసుకున్న వ్యక్తిగత నిర్ణయమని ఆమె స్పష్టం చేసింది.ఐఏఎన్ఎస్‌తో ప్రత్యేకంగా మాట్లాడుతూ హర్మన్‌ప్రీత్ తన మనసులోని మాటలను పంచుకుంది. "దశాబ్దానికి పైగా కెప్టెన్సీ బాధ్యతను గౌరవంగా భావించాను. జట్టు ప్రయోజనాలకే ఎప్పుడూ పెద్దపీట వేశాను. ఇప్పుడు నా ఆటను మరింత ఎక్కువగా ఆస్వాదించాలనుకుంటున్నాను. నా బ్యాటింగ్‌పై దృష్టి పెట్టడంతో పాటు, కుటుంబం, స్నేహితులతో గడిపేందుకు సమయం కేటాయించాలనే ఈ నిర్ణయం తీసుకున్నాను. అయితే, ఒక సీనియర్ ప్లేయర్‌గా, మెంటార్‌గా నా అనుభవంతో జట్టుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను" అని వివరించింది.కొత్త కెప్టెన్ స్మృతి మంధానతో తనకున్న బంధం గురించి మాట్లాడుతూ, "నేను, స్మృతి మా కెరీర్‌లో కీలక దశలను కలిసే చూశాం. ట్రైనింగ్ నుంచి వీడియో గేమ్స్ ఆడే వరకు ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయి. మా మధ్య బలమైన అవగాహన ఉంది. ఇప్పుడు ఆమె కెప్టెన్సీలో నా పూర్తి సహకారం అందిస్తాను. మేమిద్దరం కలిసి ఈ జట్టును నిర్మించాం. కాబట్టి మా మధ్య ఉన్న నమ్మకం, శక్తి అలాగే కొనసాగుతుందని నేను కచ్చితంగా చెప్పగలను" అని హర్మన్‌ప్రీత్ వెల్లడించింది.కెప్టెన్సీ వల్ల తన వ్యక్తిగత బ్యాటింగ్‌పై ప్రభావం పడిందా అన్న ప్రశ్నకు, "కెప్టెన్‌గా కొన్నిసార్లు వ్యక్తిగత లక్ష్యాలను పక్కన పెట్టాల్సి వస్తుంది. జట్టు ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాలి. నా బ్యాటింగ్‌ను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు, కానీ ఇప్పుడు మరింత స్వేచ్ఛగా, స్పష్టతతో నా పాత్రను నిర్వర్తించాలనుకుంటున్నాను" అని బదులిచ్చింది. వన్డే ప్రపంచకప్ గెలవాలన్న తన చిరకాల కల నెరవేరిందని, అందుకే ఎలాంటి విచారం లేకుండా సంతృప్తిగా బాధ్యతల నుంచి తప్పుకుంటున్నానని హర్మన్‌ప్రీత్ తెలిపింది.భవిష్యత్ ప్రణాళికల గురించి చెబుతూ, "కెప్టెన్సీ బాధ్యత ముగిసింది, కానీ ఒక క్రికెటర్‌గా నా ప్రయాణం కొనసాగుతుంది. నాలో నాయకత్వ లక్షణాలు ఎప్పటికీ ఉంటాయి. దేశం కోసం మరిన్ని ట్రోఫీలు గెలవాలన్న ఆకలి ఇంకా తీరలేదు. అభిమానుల ప్రేమ, మద్దతుతో నా అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ప్రయత్నిస్తాను. జట్టుకు అవసరమైనప్పుడు బంతితోనూ రాణించడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అని హర్మన్‌ప్రీత్ కౌర్ తన సంకల్పాన్ని స్పష్టం చేశారు.

# రుణగ్రహీతలకు గుడ్ న్యూస్ చెప్పిన హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్.. వడ్డీ రేట్లు తగ్గింపు..!

పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తీసుకురావడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచింది. బుధవారం నాడు రెపో రేటును 5.25% నుండి 5.5%కి పెంచింది. దీంతో లోన్లు తీసుకున్నవారిపై భారం పడే అవకాశం ఉంది. బ్యాంకులు లోన్లపై వడ్డీ రేట్లు పెంచే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే విచిత్రంగా ప్రైవేట్ దిగ్గజ బ్యాంక్ హెచ్‌డిఎఫ్‌సీ కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంక్ తన ఆధారిత గృహ రుణాలపై అన్ని కాలపరిమితులకు వడ్డీ రేట్లను 15 బేసిస్ పాయింట్ల వరకు తగ్గించింది. దీనివల్ల సంబంధిత రుణగ్రహీతల నెలవారీ వాయిదాలు తగ్గనున్నాయి. ఒక బేసిస్ పాయింట్ అనేది ఒక శాతం పాయింట్‌లో వందో వంతుకు సమానం. హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం సవరించిన రేట్లు అక్టోబర్ 7, 2026 నుంచి అమల్లోకి వస్తాయి. ఈ సవరణ తర్వాత రుణ కాలపరిమితిని బట్టి హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ రేట్లు 7.80 శాతం నుంచి 8.55 శాతం మధ్య ఉంటాయి. గతంలో రుణ కాలపరిమితిని బట్టి హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ వీజూ= రేట్లు 7.90 శాతం నుంచి 8.60 శాతం మధ్య ఉండేవి. హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ 'ఓవర్‌నైట్' (ఒక రోజు కాలపరిమితి) సెప్టెంబర్ 2026లో ఉన్న 7.90 శాతం నుంచి అక్టోబర్ 2026 నాటికి 7.80 శాతానికి తగ్గింది (10 బేసిస్ పాయింట్ల తగ్గింపు). లోన్లు తీసుకున్న వారికి షాక్.. ఆర్బీఐ రెపో రేటు పెంపుతో పెరగనున్న రుణ భారం..! ఒక నెల కాలపరిమితి గల వా రేటు 7.90% నుంచి 7.75%కి (15 బేసిస్ పాయింట్లు)




తగ్గింది. మూడు నెలల రేటు 8.05% నుంచి 7.95 శాతాకి (10 బేసిస్ పాయింట్లు) తగ్గింది. హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ 6 నెలల రేటు 8.25% నుంచి 8.15%కి తగ్గగా, ఒక సంవత్సరం ఎంసీఎల్‌ఆర్ రేటు 8.35% నుంచి 8.30%కి (5 బేసిస్ పాయింట్లు) తగ్గింది. 2-ఏళ్ల 8.45% నుంచి 8.40%కి తగ్గింది. అలాగే 3-ఏళ్ల కూడా సెప్టెంబర్‌లో ఉన్న 8.60% నుంచి అక్టోబర్ 2026 నాటికి 8.55%కి (5 బేసిస్ పాయింట్లు) తగ్గింది. ఎంసీఎల్‌ఆర్ అనేది ఒక నిర్దిష్ట రుణంపై ఆర్థిక సంస్థ వసూలు చేయాల్సిన కనీస వడ్డీ రేటు. ఇది రుణంపై వడ్డీ రేటు కనిష్ట పరిమితిని నిర్దేశిస్తుంది. ఆర్బీఐ ప్రత్యేకంగా వేరే విధంగా సూచించకపోతే, రుణగ్రహీతలకు ఈ రేటు పరిమితి స్థిరంగా ఉంటుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2016లో విధానాన్ని ప్రవేశపెట్టింది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు. మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# 150 కి.మీ వేగంతో బంతులు.. హెల్మెట్ లేకుండా ఎలా ఆడారు.. గవాస్కర్ ఫన్నీ రిప్లై!



భారత క్రికెట్ దిగ్గజం, లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ తన ఆరంభ రోజుల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని అంద రినీ నవ్విం చాడు. హెల్మెట్ లేకుండానే ప్రపంచంలోని అత్య ంత భయంక రమైన ఫాస్ట్ బౌలర్లను ఎదుర్కొన్న రోజుల గురించి సన్నీ పంచుకున్న అనుభవాలు ఆసక్తికరంగా ఉన్నాయి. రవిశాస్త్రితో కలిసి గవాస్కర్ ఇటీవల 'ది గ్రేట్ ఇండియన్ కపిల్ శర్మ షో' సీజన్ 5లో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా చేసిన సరదా వ్యాఖ్యలు హైలైట్‌గా నిలిచాయి. కార్యక్రమంలో భాగంగా హోస్ట్ కపిల్ శర్మ ఆనాటి భీకరమైన వెస్టిండీస్ జట్టు ఫొటోను చూపిస్తూ.. "ఆ రోజుల్లో ఎలాంటి రక్షణ కవచాలు లేకుండా, ముఖ్యంగా హెల్మెట్ లేకుండా అంత వేగవంతమైన బౌలర్లను ఎలా ఎదుర్కొన్నారు" అని గవాస్కర్‌ను ప్రశ్నించారు. అప్పట్లో బంతులు గంటకు దాదాపు 150 కిలోమీటర్ల వేగంతో దూసుకొచ్చేవని గుర్తుచేసుకున్న గవాస్కర్.. "అందర్ భేజే మే కుచ్ నహీ థా" (అప్పుడు బుర్రలో ఏమీ లేదు.. తగిలితే ఏమవుతుంది.. బుర్రలో ఏదైనా ఉంటే కదా భయపడాలి!) అంటూ చమత్కరించాడు. సన్నీ సమాధానంతో షోలో నవ్వులు పూశాయి.ఈ సంభాషణ పాతతరం క్రికెటర్ల జ్ఞాపకాల్లోకి తీసుకెళ్లింది. దేశం కోసం ఆడటమే గొప్ప గౌరవంగా భావించేవాళ్లమని, అతి తక్కువ రక్షణ పరికరాలతోనే భయంకరమైన పేస్ బౌలింగ్‌ను ఎదుర్కొన్నామని గవాస్కర్ వివరించాడు. కేవలం 38 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్‌కు ఎందుకు వీడ్కోలు పలికాడో కూడా తెలియజేశాడు. ఐపీఎల్ రాకతో క్రికెట్‌లో వచ్చిన మార్పులపైనా తన అభిప్రాయాలను పంచుకున్నాడు.ఈ షోకు రవిశాస్త్రి తొలిసారిగా హాజరుకావడం విశేషం. మరోవైపు ప్రముఖ కమెడియన్ సునీల్ గ్రోవర్, దిగ్గజ ఆల్‌రౌండర్ కపిల్ దేవ్ గెటప్‌లో కనిపించి ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. ఇక, నవజ్యోత్ సింగ్ సిద్ధూ కూడా తన కెరీర్ తొలిరోజుల్లో వచ్చిన అలవెన్సులతో హెల్మెట్ కొనుక్కున్న విషయాన్ని, రవిశాస్త్రితో రూమ్ షేర్ చేసుకున్న నాటి సంగతులను గుర్తుచేసుకున్నాడు. మొత్తంగా ఈ ఎపిసోడ్, క్రికెట్ పాత జ్ఞాపకాలు, లాకర్ రూమ్ కథలు, కామెడీల కలబోతగా అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంది.

# రూ.లక్ష జీతం ఉంటేనే బెంగళూరు రండి.. వైరల్ అవుతున్న మహిళ వీడియో..!



బెంగళూరులో జీవించడం చాలా ఖరీదుగా మారుతుంది. ముఖ్యంగా ఇంటి అద్దెలు భారీగా పెరిగాయి. ఒక ఇంట్లో దిగాలంటే.. కనీసం రూ.2 నుంచి రూ.3 లక్షలు చేతిలో ఉండాలని అక్కడి వారు చెబుతున్నారు. సెక్యూరిటీ డిపాజిట్ కే రూ. లక్షలు చెల్లించాల్సి వస్తుందని చెబుతున్నారు. తాజాగా బెంగళూరు పరిస్థితి గురించి ఓ మహిళ కీలక వ్యాఖ్యలు చేశారు. అత్రేయి అనే మహిళ తన ఇన్‌స్టాగ్రామ్ వీడియోలో బెంగళూరులో పెరుగుతున్న జీవన వ్యయం గురించి ప్రస్తావిస్తూ, మధ్యతరగతి కుటుంబాలకు నగరంలో ఇల్లు సమకూర్చుకోవడం లేదా అద్దెకు ఉండటం కష్టంగా మారుతోందని వివరించారు. బెంగళూరుకు మారాలని అనుకునే వారికి కనీసం నెలకు రూ. 1 లక్ష ఆదాయం ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. ఆమె ప్రకారం సొంత ఇల్లు కలిగి ఉండటం చాలా మధ్యతరగతి కుటుంబాలకు ఒక ముఖ్యమైన ఆర్థిక లక్ష్యం, కానీ బెంగళూరులో ఆస్తి ధరల కారణంగా ఆ లక్ష్యాన్ని చేరుకోవడం కష్టమవుతుందన్నారు. నగరంలో ఇళ్ల ధరలు దాదాపు రూ. 2 కోట్ల నుంచి ప్రారంభమవుతాయని, మంచి రవాణా సౌకర్యాలున్న ప్రాంతాలు, గేటెడ్ కమ్యూనిటీలలోని ఇళ్ల ధరలు రూ. 3 కోట్ల నుంచి రూ. 4 కోట్ల వరకు ఉండవచ్చని ఆమె పేర్కొన్నారు. అలాగే నగరంలోని అద్దెల గురించి ప్రస్తావిస్తూ, గేటెడ్ కమ్యూనిటీలో నివసించడం వల్ల నెలవారీ ఖర్చులు గణనీయంగా పెరుగుతాయని ఆమె వివరించారు. బెంగళూరు ట్రాఫిక్‌కు చెక్.. 270 కిమీ కారిడార్ వచ్చేస్తోంది.. ఎక్కడి నుంచి అంటే.. ఒక సాధారణ 2దీఎఖ అపార్ట్‌మెంట్ అద్దె నెలకు దాదాపు రూ. 40,000 నుంచి రూ. 45,000 వరకు ఉంటుందని చెప్పారు. గేటెడ్ కమ్యూనిటీల వెలుపల ఉండే స్వతంత్ర ఇళ్లకు కూడా సుమారు రూ. 30,000 అద్దె ఉండవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ గణాంకాల ఆధారంగా తక్కువ జీతం ఉన్నవారి కంటే నెలకు రూ. 3 లక్షల నుంచి రూ. 4 లక్షలు సంపాదించే వారికి బెంగళూరులో జీవించడం ఆర్థికంగా సౌకర్యవంతంగా ఉంటుందని ఆమె అంచనా వేశారు. "నెలకు కనీసం రూ. 1 లక్ష సంపాదించకపోతే బెంగళూరుకు రావద్దు" అనే శీర్షికతో ఈ వీడియో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోపై నెటిజన్లు స్పందించారు. ఎవరైనా జూనియర్ ఎక్కడో ఒకచోట తమ ప్రస్థానాన్ని ప్రారంభించాల్సిందేనని. వారు ఈ సలహాను అస్సలు పాటించకూడదని కామెంట్ చేశారు. ఆమె అద్దెను చాలా ఎక్కువగా చెబుతున్నారని మరొకరు కామెంట్ చేశారు. తాము గత ఏడాది మా 4 దీఎఖ విల్లాను నెలకు 50 వేల అద్దెకు ఇచ్చామని పేర్కొన్నారు. "మీ జీతానికి తగినట్లుగా అపార్ట్‌మెంట్‌ను అద్దెకు తీసుకోండి. మీ జీతం నెలకు లక్ష రూపాయలు ఉండి కూడా, 50 వేల అద్దె ఉండే విలాసవంతమైన గేటెడ్ కమ్యూనిటీలో ఉండాలని మీరు కోరుకుంటే, అది మీ సమస్యే తప్ప నగరం సమస్య కాదన్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి.

తొలివార్త





## దశరథ మహారాజుగా అరుణ్ గోవిల్.. 'రామాయణం' నుంచి ఫస్ట్ లుక్!

బాలీవుడ్ దర్శకుడు నితేష్ తివారీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణం' నుంచి తాజాగా మేకర్స్ మరో ఆసక్తికర అప్‌డేట్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో అయోధ్య రాజు దశరథుడిగా నటిస్తున్న సీనియర్ నటుడు అరుణ్ గోవిల్ పోస్టర్‌ను చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. గతంలో రామానంద్ సాగర్ తెరకెక్కించిన ఐకానిక్ టీవీ సీరియల్ 'రామాయణ్'లో రాముడి పాత్రలో నటించి దేశవ్యాప్తంగా అపారమైన గుర్తింపు తెచ్చుకున్న అరుణ్ గోవిల్, దశాబ్దాల తర్వాత మళ్లీ అదే రామాయణ కథలోకి రావడం విశేషం. ఒకప్పుడు ఒక తరానికి రాముడిని పరిచయం చేసిన ఆయన, ఇప్పుడు అయోధ్య రాజుగా రామాయణ ప్రపంచంలోకి తిరిగి వస్తున్నారు. దశరథుడిగా అరుణ్ గోవిల్ అంటూ చిత్రబృందం రాసుకొచ్చింది. ఈ పోస్టర్‌లో 68 ఏళ్ల అరుణ్ గోవిల్ రాజసంగా అయోధ్య సింహాసనంపై కూర్చున్నట్లుగా కనిపించారు. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తుండగా, అరుణ్ గోవిల్ కీలకమైన దశరథ మహారాజు పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా మొదటి భాగం నవంబర్ 6, 2026న దీపావళి కానుకగా విడుదల కానుండగా, రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషలతో పాటు ఐమ్యాక్స్ ఫార్మాట్‌లోనూ ఈ చిత్రం విడుదల కానుంది.



## బేబీ బంప్‌తో సమంత స్టన్నింగ్ లుక్.. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోలు!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు సోషల్ మీడియాలో మరోసారి హాట్ టాపిక్‌గా మారారు. తాజాగా ఆమె పంచుకున్న గ్లామరస్ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ప్రత్యేకమైన ఫ్యాషన్ లుక్‌లో సమంత ఇచ్చిన స్టైలిష్ పోజులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా బ్లాక్ కేప్-స్టైల్ టాప్, మెరిసే సీక్విన్ స్కర్ట్‌లో ఆమె కనిపించిన తీరు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. సమంత తాజా ఫోటోషూట్‌లో బ్లాక్ సాటిన్ హై-నెక్ టాప్ ధరించారు. దానికి ఫ్లోర్ లెంగ్త్ కేప్ స్లీవ్స్ జోడించడంతో ఆమె లుక్‌కు మరింత రాయల్ టచ్ వచ్చింది. డార్క్ బ్రాంజ్, బ్లాక్ సీక్విన్ డిజైన్‌తో ఉన్న హై-వెయిస్ట్ స్కర్ట్ ఈ మొత్తం లుక్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సింపుల్‌గా ఉన్నప్పటికీ ఎంతో స్టైలిష్‌గా కనిపించేలా ఈ లుక్‌ను రూపొందించారు. సమంతకు సంబంధించిన స్టైలింగ్, ఆభరణాలు, హెయిర్‌స్టైల్, మేకప్ మొత్తం కలిసి ఫోటోషూట్‌కు మరింత గ్లామర్‌ను తీసుకొచ్చాయి. తాజా ఫొటోల్లో సమంత తనదైన కాన్ఫిడెంట్ స్టైల్‌తో కనిపించారు. ఆమె ఫొటోలు సోషల్ మీడియాలోకి వచ్చిన వెంటనే అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. సమంత కొత్త లుక్ చాలా అందంగా ఉందంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం సమంతకు సంబంధించిన ఈ ఫోటోషూట్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఆమె ఫ్యాషన్ సెన్స్, స్టైలిష్ లుక్‌పై అభిమానులు ప్రత్యేకంగా కామెంట్లు చేస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. నటిగా మాత్రమే కాకుండా నిర్మాణ రంగంలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఆమె నిర్మాణంలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రంపై కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అదే సమయంలో 'సెలబ్రిటీ మాస్టర్ చెఫ్ తమిళం' కార్యక్రమానికి హోస్ట్‌గా వ్యవహరిస్తూ.. మరోవైపు 'రక్త బ్రహ్మాండ్' అనే వెబ్ సిరీస్‌లోనూ భాగమవుతున్నారు. దీంతో వ్యక్తిగత విషయాలతో పాటు వరుస ప్రాజెక్టులతోనూ సమంత ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తున్నారు.




## సంక్రాంతి రేసు నుంచి 'విశ్వంభర' ఔట్.. మార్చిలో మెగాస్టార్ డబుల్ ట్రీట్!

మెగాస్టార్ చిరంజీవి హీరోగా 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'. భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో రూపొందుతున్న ఈ విజువల్ వండర్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తికావడంతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా తుది దశకు చేరుకున్నాయి. అయితే ఈ సినిమా ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనే విషయంలో కొంతకాలంగా కొనసాగుతున్న సస్పెన్స్‌కు త్వరలోనే తెరపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిలింనగర్ వర్గాల సమాచారం ప్రకారం.. 'విశ్వంభర'ను 2027 మహాశివరాత్రి సందర్భంగా మార్చి నెలలో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై నిర్మాణ సంస్థ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. వాస్తవానికి 'విశ్వంభర' ఎప్పుడో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. కానీ ఇది సోషియో ఫాంటసీ కథ కావడంతో సినిమాలోని విజువల్స్, గ్రాఫిక్స్ అత్యంత సహజంగా, అద్భుతంగా కనిపించాలనే ఉద్దేశంతో మేకర్స్ ఎక్కువ సమయం తీసుకున్నట్లు తెలుస్తోంది. విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదనే ఉద్దేశంతో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో పనులు చేయించినట్లు సమాచారం. క్వాలిటీ విషయంలో రాజీపడకపోవడం వల్లే సినిమా విడుదలలో ఆలస్యం జరిగినట్లు టాక్. ప్రస్తుతం సినిమా తుది కాపీకి సంబంధించిన పనులు పూర్తయినప్పటికీ.. భారీ స్థాయి చిత్రానికి సరైన విడుదల తేదీ, సోలో రిలీజ్ అవకాశాన్ని చూసుకుంటున్నారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మెగాస్టార్ చిరంజీవి సినిమాలకు సంక్రాంతి సీజన్ ప్రత్యేకమైనది. దీంతో 'విశ్వంభర' కూడా 2027 సంక్రాంతి బరిలోకి వస్తుందని గతంలో ప్రచారం జరిగింది. అయితే అదే సమయంలో చిరంజీవి-బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మరో భారీ చిత్రం 'కాకా'ను జనవరి 13న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.ఒకే హీరో నటించిన రెండు భారీ చిత్రాలు ఒకే పండుగ సీజన్‌లో విడుదలైతే కలెక్షన్ల పరంగా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. దీంతో రెండు సినిమాల మధ్య పోటీ లేకుండా 'విశ్వంభర'ను సంక్రాంతి రేసు నుంచి తప్పించి మార్చిలో విడుదల చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. 'విశ్వంభర'ను మహాశివరాత్రి సీజన్‌కు తీసుకురావడం వెనుక మరో కారణం కూడా ఉందని తెలుస్తోంది. ఫాంటసీ కథాంశం, దైవిక అంశాలతో తెరకెక్కుతున్న ఈ సినిమాకు శివరాత్రి పండుగ వాతావరణం మరింతగా కలిసొస్తుందని చిత్రబృందం భావిస్తున్నట్లు సమాచారం.అదే జరిగితే సంక్రాంతికి 'కాకా'తో సందడి చేయనున్న చిరంజీవి.. కేవలం రెండు నెలల వ్యవధిలోనే మార్చిలో 'విశ్వంభర'తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఒకే ఏడాది తొలి మూడు నెలల్లోనే మెగాస్టార్ నుంచి రెండు భారీ చిత్రాలు విడుదల కానుండటం అభిమానులకు డబుల్ ట్రీట్‌గా మారనుంది.



## 'ఆయా షేర్' వీడియో సాంగ్ విడుదల.. ఈ పాటతోనే 'ది ప్యారడైజ్'చిత్రానికి భారీ హైప్!

నేచురల్ స్టార్ నాని హీరోగా, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాని ఇండియా చిత్రం 'ది ప్యారడైజ్'. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమా విడుదలకు ముందే పాటలు, మాస్ ఎలివేషన్స్‌తో 'ది ప్యారడైజ్' సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.ఇక ఈ చిత్రానికి సంబంధించిన తొలి పాట 'ఆయా షేర్' ఇప్పటికే ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుంది యూట్యూబ్‌తో పాటు డిజిటల్ వేదికలపై కూడా ఈ సాంగ్ అనేక రికార్డులు సాధించింది. దీంతో పాట 'ది ప్యారడైజ్' మ్యూజికల్ ప్రమోషన్స్‌లో ఈ పాట కీలకంగా మారింది. తాజాగా ఈ పాటకి సంబంధించిన ఫుల్ వీడియో విడుదల చేశారు. ఈ పాటలోని నాని సిగ్నేచర్ స్టెప్పులకి ప్రతి ఒక్కరు ఫిదా అవుతున్నారు 'ఆయా షేర్' పాటకు అనిరుధ్ రవిచందర్ అందించిన హై-వోల్టేజ్ సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలిచింది కాసర్ల శ్యామ్ రాసిన ఎనర్జిటిక్ సాహిత్యానికి అద్దుల జంగిరెడ్డి, అర్జున్ చాందీ తమదైన శైలిలో గాత్రాన్ని అందించారు. పాటలోని క్యాచీ ట్యూన్, పవర్‌ఫుల్ బీట్స్, మాస్ కొరియోగ్రఫీ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి.యూత్, కాలేజీ విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రేక్షకుల్లో ఈ పాటకు మంచి క్రేజ్ ఏర్పడింది. సోషల్ మీడియా రీల్స్ నుంచి పబ్లిక్ ఈవెంట్స్, వేడుకల వరకు 'ఆయా షేర్' సందడి కనిపించింది. ముఖ్యంగా పాటలోని బీట్స్, హుక్ స్టెప్పులు అభిమానులను ఆకట్టుకోవడంతో ఇది సెలబ్రేషన్ సాంగ్‌గా మారిపోయింది. 'దసరా' వంటి ఊరమాస్ విజయాన్ని అందించిన శ్రీకాంత్ ఓదెల. 'ది ప్యారడైజ్'లో నానిని మరింత రగ్గడ్, పవర్‌ఫుల్ పాత్రలో చూపించారు. నాని లుక్, బాడీ లాంగ్వేజ్ మేనరిజమ్స్, స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. ఇప్పటివరకు కనిపించని విధంగా నాని కొత్త అవతార్‌లో కనిపించడం సినిమాపై అంచనాలు మరింత పెంచింది. కాయాదు లోహార్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు, రాఘవ్ జుయల్, బాబు మోహన్, సంపూర్ణేష్ బాబు కీలక పాత్రల్లో నటించారు.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040